16 పేజీలు సంపుటి 5 సంచిక 21 1 అవశ్య ప్రచారంగల పీసీ వారపత్రిక 15-4-77 1 రూపాయి

కాగడా

ప్రింటుకనబడక నిర్మాతకాకిగోల
కష్టమ్స్ లో పద్మాలయవారికష్టాలు
దుష్టుల్నిపట్టిశిక్షించితీరాలి: కాగడా
శతదినోత్సవాలు: వంధిమాగధులకాకాలు



సంస్కారనాయకి స్నేహలత చిత్రవధ

బుద్ధిచెప్తానని ఫెర్నాండేస్ శపథం

ఎడిటోరియల్

చచ్చిపోయింది స్నేహ కాదు ఫిలిం పరిశ్రమ పరువు!

"ఒదిలిపెట్టను. నిందితులకు తగ్గ బుద్ధి చెబుతాను. అందుకే బ్రతికి వున్నాను ఎన్నెన్నో చిత్రహింసలు అనుభవించికూడా. మంత్రులేకావచ్చు, ముఖ్య మంత్రులే కావచ్చు, ఉద్యోగులేకావచ్చు, ప్రధానోద్యోగులే కావచ్చు, మట్టి తినిపిస్తాను ఒక్కొక్కళ్ళ చేత...." ఇది ప్రస్తుత కమ్యూనికేషన్స్ మంత్రి జార్జి ఫెర్నాండేస్ చేసిన సింహగర్జన. 'కరంట్'కిచ్చిన యింటర్వ్యూలో ఆయన నోటినుంచి బయటపడ్డ అగ్నిజ్వాల!

స్నేహ....చచ్చిపోయింది

చచ్చిపోలేదు. చంపేశారు!

చంపడంలో అలాగా యిలాగా కాదు—చిత్రహింసపెట్టి—చిత్రవధకు గురిచేసి!

ఆడదన్న కనీసపు దాక్షిణ్యంకూడా లేకుండా పోయింది ఆనాటి ప్రభుత్వానికి. కిరాతకులు కూడా చెయ్యని పనిచేస్తారు. అటుతిప్పారు, ఇటుతిప్పారు, అజైలుకు మార్చారు, యీజైలుకు మార్చారు, బట్టలు విప్పి పరీక్షించారట కూడా—ఫెర్నాండేస్ జాడ తెలుస్తుందేమోనని! మూర్ఖులు! మూర్ఖులుకారు. మహామృగాలు!

ఇంక బ్రతకదు—చావుకు దగ్గరైపోయింది అన్నది తేలిపోయాక యింటికి తీసుకొచ్చి పారేశారు అధికారులు. జైళ్ళలోనే చచ్చిపోయింది. అధికారుల కబంధ హస్తాల్లోనే అస్తమించింది. ఇంటికొచ్చిన తర్వాత చావలేదామె. చచ్చిపోతుందన్నది తేలిన తర్వాతనే యింట్లో పారేశారు దేహాన్ని!

ఎన్ని హింసలు పడిందో ఎంతగా కన్నీరు మున్నీరుగా ఏడ్చిందో మహాతల్లి!

అడిగిందట కాళ్ళు పట్టుకుని అధికారుల్ని. నాకూతుర్ని ఏమీచెయ్యకండి. నా కొడుకు ఎక్కడున్నాడో చెప్పండి అంటూ. తల్లి ఎక్కడుందో బిడ్డలకు తెలియదు. బిడ్డలెక్కడున్నారో తల్లికి తెలియదు. తల్లీ బిడ్డల్ని గురించి చావుకు సిద్ధంగా వున్నా తాతగారి గోల. మనస్సు చెదిరిగుండెలు పగిలి పరుగులుతీస్తూనే వున్నాడు భర్త!

చచ్చిన శవాన్ని ఊపిరి వుండగా యింటికి తెచ్చిపారేశారు. ఒదిలిపెట్టిన తర్వాతనే చచ్చిపోయింది తప్ప మాతప్పేమీ లేదంది ఆతర్వాత ప్రభుత్వం!

అన్యాయంగా అక్రమంగా గతప్రభుత్వపు కబంధహస్తాల్లో చచ్చిపోయిన నిర్భాగ్యురాలు స్నేహ!

'సంస్కార' అన్న కన్నడ చిత్రంతీసి అనేకానేక అవార్డుల్ని సాధించుకున్న నిర్మాత. ఆ ఒక్క చిత్రంతోనే మహానటి ఉత్తమకళాకారిణి అనిపించుకున్న ప్రజ్ఞానిధి. సమాజసేవకూ లలిత కళలకూ స్నేహ పిపాసకూ జీవితాన్ని అంకితంచేసుకున్న మహాజ్ఞాని. శ్రీమతి స్నేహలతారెడ్డిని స్నేహ అనిపిలవడమే అందరికీ తెలుసు. ఆ పిలుపునుబట్టే వూహించుకోవచ్చు యెందరెందరి ఆత్మీయతను ఎంతగా సాధించుకుందో!

భారత చలనచిత్ర పరిశ్రమ గర్వించదగ్గ వ్యక్తిత్వమామెది. ఆమె దుర్మరణానికిగాని చిత్రహింసలకుగాని ఫిలిం పరిశ్రమ నోరు మెదపలేకపోయింది. ఏమిటీ దారుణం అని అడగలేకపోయింది. తెలిసి కూడా తెలియనట్లు వూరుకుంది. దక్షిణభారత పరిశ్రమలో ప్రముఖులున్నారు. పెద్దలున్నారు. ఒక్కరూ నోరుమెదపలేదు. కారణం—ఎమర్జన్సీ! ఎవడు నోరెత్తితే వాడి బ్రతుకూ అంతే. ఎక్కడున్నాడో బ్రతికి వున్నాడో చచ్చిపోయాడో కూడా తెలియదాతర్వాత కుటుంబానికి! అందుకే ఎవరూ నోరెత్తలేకపోయారు! ఒక ఆడదాని బ్రతుకునూ శీలాన్నీ కాపాడలేకపోయారు. మన హీరోలు పెద్దకళాకారులు! డూపుల్ని వేసుకుని ఎంతమందినైనా కొట్టగలరు! కనుకనే 'హీరో'లు అనిపించుకున్నారు. ఎక్కడే కొంపలంటుకున్నా వీళ్ళ సహకారాన్నే అర్థిస్తాయి ప్రభుత్వాలు. బస్సుల్లో వూరేగుతారు ప్రభుత్వాలకు సహకరించడంకోసం! కాని సాటి నిర్మాత సాటినటి అంతంత ఘోరాలకు గురై అర్థాంతరంగా అస్తమిస్తే మాట మటుకైనా ఒక్క ప్రశ్నవెయ్యలేకపోయారు ప్రభుత్వాన్ని!

స్నేహ చేసిన తప్పేమిటి?—అప్పటికి అండర్ గ్రౌండ్‌లో వున్న జార్జి ఫెర్నాండేస్ ఒకప్పుడు ఆ కుటుంబానికి ఫ్రెండట! అదే ఆమె చేసిన తప్పు! ఫెర్నాండేస్ ఎక్కడున్నాడో ఏం చేస్తున్నాడో ఆమెకెలా తెలుస్తుంది! అందుకోసం "నీకు తెలుసు నిజం చెప్పమని" ప్రాణాలు తీస్తారా? చిత్రహింసలు పెడతారా?

అరెస్టు కావడానికి ముందు రోజు మద్రాసులో కొత్త చిత్రం షూటింగు ప్రారంభించింది. షూటింగు ముగించుకుని హోటలుకు (బసవున్నచోట) చేరేసరికి ఎదురుచూస్తున్న పోలీసులారీ! అంతే— ఆ ఒక్కరోజు షూటింగుతో ఆ చిత్రం పూర్తయిపోయింది! ఆ తల్లి బ్రతుకు కూడా పూర్తయి పోయింది!



ఎత్తుల్ని కొంతమంది మరీ గోధుమరవ్వ సంచుల్లా పెంచేసుకుంటారు. ఒళ్ళంతా కూడా ఆ ఎత్తులతో పోటీపడి విస్తరిస్తేనే నిండుగా కనిపిస్తుంది విగ్రహం. జయలలిత దశదిశలా సక్రమంగా కొల్చి పెంచుకున్నట్టు పెంచుకుంది దేహాన్ని. మెడలో ఓబరువైన గొలుసు పారేసుకున్నప్పుడే వింధ్యసాత్పురాలు వేరైన లోయ కనిపిస్తుంది అందంగా!

"శింగన్న శపథం"లో చూడచ్చు యీ సుందర తనూ వైశాల్యాన్ని!

జార్జి ఫెర్నాండేస్ ఆర్నెల్లు అండర్‌గ్రౌండ్‌లో వున్నాడు. బాబాల వేషాల్లో తిరిగాడు. శిక్కు వేషాల్లో తిరిగాడు. ప్రభుత్వాన్ని ముప్పు తిప్పలు పెట్టాడు. చివరికో స్నేహద్రోహి కారణంగా పట్టు బడిపోయాడు. సంకెళ్ళు వేశారు. కాళ్ళకి చైన్లు బిగించారు. చితగపొడిచారు. ఎన్నికల్లో ప్రజలమధ్యకు కూడా వెళ్ళనివ్వలేదు. ప్రధానమంత్రికి (ఇందిర) సిగ్గు వచ్చేలా బ్రహ్మాండమైన ప్రజాభిమానంతో అఖండవిజయం సాధించాడు. విజృంభించాడు.

రాక్షస రాజ్యం అంతరించింది. మహామహా ఘోరాలకు కారకులైన దుష్టులందరికీ కఠినశిక్షలు పడేంతవరకూ నిద్రించ కూడదు జాతి. "గతం గతః మరచిపోదాం" అనుకుందా యీ ప్రభుత్వం, యీప్రభుత్వానికి కూడా ఇందిర ప్రభుత్వానికి పట్టినగతే పడుతుంది. ప్రజాకోటి వీర విక్రమ స్థాయిలో విజృంభించింది. యీ విజృంభణను "నెగ్గేశాం గదా" అని విస్మరించరాదు ప్రభుత్వం! సామాన్యుడికి ఒకచట్టం పెద్దలకు ఒక చట్టం వుండకూడదు. దోషుల్ని పట్టి పల్లారుస్తామని ప్రామిస్‌లు చేసి ప్రభుత్వంలోకి వచ్చింది జనతాపార్టీ. చేసినప్రామిస్‌ను విస్మరించడం క్షమించరాని అపరాధంగా పరిగణిస్తుంది ప్రజ!

ప్రఖ్యాత నిర్మాత, మహానటి స్నేహ కుటుంబం గతి ఏమైంది? యెలా వున్నదిప్పుడు? అన్నదైనా ఫిలింపరిశ్రమ పట్టించుకుంటే అదిచాలు ప్రస్తుతానికి!—

—ఎడిటర్

మనకురానున్న మరో ఎమర్జన్సీ: సిద్ధంగా వుండండి అర్ధాంతరపు చావులకు!

దేశవ్యాప్తంగా మద్యపాన నిషేధాన్ని విధించడానికీ ఆలోచిస్తోందట జనతా ప్రభుత్వం! ఇదా యిప్పుడంతగా ముంచుకొచ్చిన ముఖ్యమైన పని వీళ్ళకి!

మద్యపాన నిషేధం కాంగ్రెస్ ప్రణాళికలో ఒక అంశం గనుక దాన్ని అమలు పరచాలి అంటున్నారిప్పుడు "జనతా"లోని పెద్దలు కొందరు! కాంగ్రెస్‌ను పూడ్చిపెట్టేసినవాళ్ళకి కాంగ్రెస్ ఏనాడో రాసుకున్న ప్రణాళికతో ప్రమేయమేమిటి! జనతా ప్రణాళికను గురించీ అందులో మద్యపాన నిషేధాన్ని ప్రవేశ పెట్టడాన్ని గురించీ మాట్లాడితే బాగుంటుంది గాని

(తరువాయి 3 వ పేజీలో)

ముఖచిత్రాలు: జగపతీవారి 'బంగారు బొమ్మలు'లో అక్కినేని మంజుల అన్నపూర్ణావారి 'ప్రేమలేఖలు'లో మురళీ మోహన్ జయసుధ:

విజయనిర్మల దర్శకత్వంలో

ఆదుర్తి చిత్ర ప్రెజంట్స్

శ్రీ విజయకృష్ణా మూవీస్ వారి

రసమయ గాథ

పంచాయితీ

కృష్ణ

విజయనిర్మల

రమాప్రభ

కాంతారావు

నాగభూషణం

త్యాగరాజు

అల్లురామలింగయ్య

విజయలలిత

విజయనిర్మల

మహాదేవన్

ఆంధ్రులందరూ అద్వితీయ చిత్రంగా

మెచ్చుకుంటున్న ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి

రజతోత్సవ చిత్రం



ఆలుమగలు

నాగేశ్వరరావు

వాణిశ్రీ

రోజారమణి

గుమ్మడి

నారాయణరావు

లక్ష్మీకాంత్

రోజారమణి

మరియు ఎందరో

అతిరథ మహారథులు

ఎ. వి. సుబ్బారావు

తాతినేని రామారావు

తాతినేని చలపతిరావు

ఎడిటర్స్ మెయిల్



బట్ట కట్టుకున్నప్పుడు కనిపించే సొగసులు విప్పిపారేస్తే కనబడవు కొందరాడవాళ్ళలో. అయితే ఎంతగా బట్ట తీసేస్తే అంతగా విరగబడి చూసే తరం తయారైపోయిందిప్పుడు. ప్రేక్షకులిచ్చిన అఖండమైన డిమాండ్ మంజుల్ని ఎంతగా మార్చేసిందో చూడవచ్చు జగపతివారి జన్మ పునర్జన్మల గాథ "బంగారు బొమ్మలు"లో!

కె. వి. రామారావు — సికింద్రాబాద్

కర్మాటీ! మీ ఓటు ఎవరికి వేశారు? నిజం చెప్పండి.?

రాణించలేదు నా ఓటు. ఓడిపోయే దిక్కుడ నా కేండిడేటు! అవన్నదగ్గరకు పోయి కూర్చున్నా బాగుండేది - అర్ధగంట వేస్టుచేశాను బుద్ధిలేక!

మీ మంజుల నాకు అక్కయ్యతో సమానం. మీతో కలిసి ఒక సినిమా తియ్యాలని వుంది. అందులో మీరు హీరో. నేను విలన్. ఏమంటారు?

అక్కయ్యలమీద మీకెంత గౌరవం వుందో కాంగ్రెస్‌ను అఖండంగా గెలిపించేసినప్పుడే అర్థం చేసుకున్నాను. కొత్తగా శ్లేష దేనికిప్పుడు!

పత్రికల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కనుక అద్దెకు తీసుకుని చదవడం మంచిదా కొనుక్కొని చదవడం మంచిదా?

అద్దెకు తీసుకోవడంలో మోసాలు సహజం. కాగడాను అద్దెకు తీసుకున్నాడట యీ మధ్య ఒక పాఠకుడు అర్ధణా తక్కువకు బేరం ఆడుకుని. ఒక షీటు (4 పేజీలు) లేదేమిటని కంప్లయింట్ చేస్తే అర్ధణాకి ఆ షీటు వరొకడికి అద్దెకిచ్చానన్నాడట ఆ అద్దెకిచ్చే బుద్ధిమంతుడు!

యర్రమిల్లి నరసింహం — విశాఖ

మాంత్రికుడు చచ్చిపోగానే మాయలూ మంత్రాలూ బంధనాలూ అన్నీ వాటంతటవే మటుమాయమైపోయినట్టుగా ఇందిరమ్మ వడిపోగానే ఎమర్జన్సీ రద్దయిపోయింది! ఏమిటి మీ కామెంట్?

ఓడిపోయిన తక్షణం ఆవిడే రద్దు చేయించింది! అమల్లో వుంచే పదవుల్లోకి వచ్చిన ప్రతిపక్షాలవాళ్ళు దాన్నే తన మీదకు తిప్పికొట్టవచ్చునని భయపడింది!

సినిమావారి చుట్టూ ప్రదక్షిణాలు చెయ్యకుండా వాళ్ళెవరితోనూ యింటర్వ్యూలు చెయ్యకుండా సినిమా పత్రికను నడపడం పైగా అన్ని పత్రికలకన్నా ఎక్కువరేటుకి అమ్మగలగడం ఆశ్చర్యంగానే వుంది. ఏమిటి కిటుకు?

రాజకీయాల్లో నిజాయితీ ఎంత వుంటుందో సినిమావాళ్ళు చెప్పే సుభాషితాల్లో నీతీ అంతే వుంటుందని ప్రజలకు ఏనాడో తెలిసిపోయింది. సినిమావాళ్ళివ్వలేని సరదాలూ నిజాలూ కాగడా యిస్తుందన్న సంపూర్ణ విశ్వాసం ఒక్కటే అందుకు కారణం!

నేను నా ఓటు వెయ్యడంకోసం పోలింగ్ బూతు దగ్గరకు వెళ్ళేసరికి అప్పటికే నా ఓటు ఎవడో వేసేశాడు! మీ వ్యాఖ్య?

దాన్నే "రిగ్గింగ్" అన్నారు మనవాళ్లు. సీత గీత దాటితే సినిమా చూడండి. మొగుడు కాస్త ఆలస్యంగా వచ్చేప్పటికి పైవాటాలో వున్న చక్రపాణి చేత వేయించేసుకుంది పెళ్ళాం! ఎన్నికల సమయంలోనూ ఆడవాళ్ళ విషయంలోనూ ఆలస్యంగా పోవడం అంత మంచిది కాదు!

ఇందిరాగాంధీ ఓడిపోయిందన్న బాధతో ఆ రోజంతా భోంచెయ్యలేదు నా భార్య. నేను హోటలుకుపోయి భోంచేసి వచ్చాను. ఏమిటి ఖర్మ మనకు ??

నేనైతే మరో నాలుగు రోజులు పెట్టుండే వాణ్ణికాదు. మకాం హోటలుకే మార్చేసేవాణ్ణి ఆమె బాధను సాకుగా అడ్డం పెట్టుకుని! మరో మనిషి సుఖపడేది — ఉచితంగా భోంచేసేది — కాస్తమస్తుగా మందు కొట్టి!

పి. వి. చలపతిరావు — గుడివాడ

ఉమన్, వైన్, వెల్తు యీ మూడింటిలో మీకు ఏదంటే ఎక్కువ యిష్టం?

వెల్తు. అదుంటే తక్కినవన్నీ యాజీగానే వస్తాయి గున్న ఏనుగుల్లా గున గునా నడుచుకుంటూ; కీలర్ కూడా కొన్నాళ్ళ పాటు మన దగ్గరే వుండి పోతుంది కావాలనుకుంటే!

కండిగట్ల ప్రభాకర్ — జనగామ

మిమ్మల్ని ఒక తార ముచ్చటగా మురిపెంగా గదిలోకి రమ్మని పిలిస్తే సంతోషంగా పోతారా? బిక్కముఖం వేసుకుని పోతారా?

ఎప్పుడూ రియాక్షనన్నది యాక్షన్ మీద ఆధారపడి వుంటుంది. సంతోషమో బిక్కముఖమో లోపల జరిగిన పెర్ఫార్మెన్సును బట్టికదా ఏర్పడుతుంది? గట్టిగా పెన వేసుకుని రెండు ముద్దులిచ్చేసి పి. ఏ. పి. లో నాకో వేషం యిప్పిస్తారుగా అంటూ "యీరోజు కొదిలెయ్యండి. రేపు స్నానం చేశాక....." అంటే బిక్కముఖం వెయ్యక వెధవ నటన నటించ గలమా!!

జి. యోగేశ్వరరావు — రాజోలు

హలం మంజుభార్గవీ ఒక్కసారిగా మీ ముందు కొచ్చారనుకోండి. ఫస్టు ప్రిఫరెన్సు ఎవరి కిస్తారు మీరు?

మంజు భార్గవి కంటే ముమ్మరంగానే వుంటుంది మా మంజుల. వయస్సు కూడా అంతకంటె తక్కువే. మడత మంచంలా వెధవ కిర్రు కిర్రు చప్పుళ్లు తప్పితే కొంతమంది దగ్గర శృంగార పాకం తక్కువా మంటఎక్కువా!

శిరసాన రాంబాబు — అముదాలవలస

ఈ మధ్య కాకినాడలో ఆనాడు పలుసార్లు మీరు మీరు పొగిడిన కృష్ణవేణిని కలిశాను. మీ గురించి అడిగాను. మందు పడితేగాని మనిషి లేవడు అంది అదోలా ముఖంపెట్టి! ఎంత వరకూ నిజం?

లేచిన తర్వాత ఎంతవరకూ తట్టుకోగల దన్నది తేలింది గనుకనే కొన్నాళ్ళపాటు కాకినాడ వదిలేసి మద్రాసు చక్కావచ్చి అజ్ఞాతంలో మకాం పెట్టి ప్రాణాలు తీసింది పొద్దున్నా మధ్యాహ్నమూ సాయంత్రమూ రాత్రీ అన్న తేడా లేకుండా — సరిగ్గా అన్నమైనా తిన నివ్వకుండా! ఎంతచక్కటి తెలుపో అంత చక్కటి పెర్ఫార్మెన్సామెది!!

పూటూరి గౌరీశంకర్ — జగిత్యాల

ఒక హిందీ తారతోనూ ఒక తెలుగుతారతోనూ సంజయ్ గాంధీకి అక్రమ సంబంధం వుందట నిజమేనా?

పెళ్ళయిన వాళ్ళతో సంబంధం "అక్రమం" గాని కానివాళ్ళతో సంబంధం "అక్రమం" యెలా అవుతుంది? ఎలాక్షన్స్ లీగలైజ్ అయిపోయాక "క్రమాల" ప్రశ్నలులేవు !!

సత్యప్రసాద్ — రాజమండ్రి

ఎంత ఆవేశమూ ఉద్రేకమూ వుంటే మాత్రం ముట్టుయనదాన్ని ముట్టుకోగలమా అన్నారు ఒక సంచికలో. నవ్వుకున్నాం. తర్వాత సంచికలో మరో ప్రశ్నకు జవాబిస్తూ "ఉత్సాహంలోనూ ఉద్రేకంలోనూ నరాల్లో తిమ్మిరి తాండవించే సందర్భాల్లోనూ తప్పొప్పులు అడ్డంరావు" అన్నారు! మీకు రెండు నాలుకలు వున్నాయి అనుకోవాలా?

మొదటి జవాబూ కరక్టే. రెండో జవాబూ కరక్టే. కాస్త ఆలోచిస్తే అంతగా ఉద్రేకం లేకపోతే మొదటి జవాబు కరక్టు. ఆలోచించుకుందుకు అవకాశ మివ్వని ఉధృత స్థితిలో పడిపోయినప్పుడు రెండోది కరక్టు. అవి అనుభవాలకు చెందిన ముచ్చట్లు! ఒకరి అనుభవాలు మరొకరిమీద రుద్దకూడదనీ రుద్దినా అర్థంచేసుకోలేరనీ యిప్పుడర్థమయింది నాకు!

"మీనా" తర్వాత చంద్రకళ మళ్ళీ ముట్టవడం చూడలేదు! ఎందువల్ల?

చిత్రాలు హిట్టయి పోతాయన్న భయం వల్లా, తమచిత్రాలు చచ్చిపోతాయన్న ఆందోళనవల్లా కొంతమంది తారలు సలహా యిచ్చారట ఆమెకు నువ్వింక ముట్టవద్దనీ బాగుండదనీ !!

ఎడిటర్సు మెయిల్

కె. సోమయాజులు—తెనాలి

ఆలుమగలు చిత్రంలో రోజారమణి బొడ్డు క్రిందకు చీరకట్టి బలే కసి పుట్టించింది. అలాగే కన్నార్పకుండా చూడాలనిపించింది. కాని ఏం లాభం? చెయ్యో చీర మడతో అడ్డం పారేసేది' మమ్మల్ని యిలా బాధ పెట్టకూడదని సలహా చెప్పకూడదూ?

ఏదైనా అలా చూపించి యిలా దాచేసు కుంటుంటేనే అందం! గుప్పిడి విప్పే సిన తర్వాత గుంభన ఏముంటుంది గనుక? కొంతమంది తారలకు దర్శ కులు కల్పించే యిలాటి అవకాశాలే పెద్ద పెద్ద "సూపర్ మార్కెట్టు"లకు కారణాలౌతున్నాయీనాడు!

ఆలుమగలు చూశారా? అక్కినేని ముప్ఫయ్ ఏళ్ళు వెనక్కు వెళ్ళినంత కుర్రవాడిగా కనిపించలేదూ?

వాణిశ్రీ మరీ "చిన్నగీత"లా తయారైంది. పెద్దగీత మరింత పెద్దదిగా కనిపించక తప్పదు! నిజానికి చాలా బాగున్నాడు!!

యం. ఎస్. ప్రసాద్—సికింద్రాబాద్

ఓ అమ్మాయి వుంది. దీపకంటె చిన్న పిల్ల. సరిగ్గా పదమూడేళ్ళు. పరువాలు పటిష్టంగా పెరిగాయి. నన్నెంతో లైక్ చేస్తుంది. కాని వాళ్ళ బ్రదర్‌కి నేనంటే మంట. ఏం చెయ్యమంటారు?

చెల్లెల్ని అసహ్యించుకున్నట్టు నటించి అన్నతో స్నేహం చెయ్యండి. అన్నను తీసుకెళ్ళి ఓ సుభముహూర్తంలో లాల్ బహదూర్ స్టేడియానికి ఉత్తరపు వీధిలో వున్న "హసీనా"కు పరిచయం చేసెయ్యండి. అక్కణ్నించి అతగాడు ఛస్తే మరి బయటపడడు. నన్ను నమ్మండి!

ఆర్వేటి జగదీష్‌గుప్త—కర్నూలు

తెలుగు రానివాళ్ళను తెలుగు నిర్మాతలు బుక్ చెయ్యడంలో అర్థం?

అందాలు పొంగే సుందరాంగుల్నుంచి మనం ఆశించేది భాష కాదనీ, భాషకు మించిన దేదో దాన్ని చూసే సంతృప్తి పడగలమనీ నిర్మాతల నమ్మకం! హసీనాకు రెండొంద లిచ్చాను నేను! ఉర్దూ తెలిసి చచ్చింది గనుకనా నాకు!

రంభ ఊర్వశి మేనక చిత్రం ప్రేక్షకుల శృంగారాభిరుచుల కనుగుణంగా చక్కగా వుంది. మరి ప్రేక్షకులు అంతగా ఆదరించలేదేమి?

కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలన్నకాంక్ష ఆంధ్ర ప్రజల్లోకూడా విశేషంగానే వుంది. కాని ఓటుమాత్రం జనతాకు కాకుండా కాంగ్రెస్‌కే వేసేశారు! ఎప్పుడేది ఎందుకు ఎందువల్ల చేస్తామో తెలిసి చస్తేకదా మనకి? అందుకే అంధులన్నారు మన్ని! రంభకీ ఊర్వశికీ పట్టించిన గతే పట్టించారు జనతా రంభకి కూడా!!



ఆమెకు ఏ ప్రమాదమూ జరగలేదు. అక్కినేని చేస్తున్నది ఫస్ట్‌ఎయిడూ కాదు. తన చేతులు బలంగా వున్నాయా ఆమెకాళ్ళు బలంగా వున్నాయా అన్నదేదో తేల్చుకుంటున్నాడు పాపం! పకకూడని చోటి కెక్కడికో చేతులు పయనిస్తున్నప్పుడు కిచ కిచలు సహజం మంజుల వంటి మన్నికున్న భామలకు. జగపతి వారి "బంగారు బొమ్మలు"లో ఒక దృశ్యం!

దాసరి నారాయణరావు ఏమయి పోయినట్టు?

జనతా విజయంతో తమకు బుద్ధొచ్చిందని ఒప్పుకున్నారు పార్లమెంటులో కాంగ్రెస్ నాయకుడు ఛావన్! దాసరి కూడా తప్పొప్పుకోగల గలిగిన గుణవంతుడే. ఒకటి రెండు చిత్రాల తర్వాత రాబోయేవి హిట్ పిక్చర్లే! యింకో మూణ్ణెలు వుంది దాసరికి బేడ్ టైమ్. బన్సీలాల్! శుక్లా సంజయ్ గాంధీల్ని కాంగ్రెస్ నుంచి కట్ చేసి పారేసినట్టు వందిమాగధుల్ని చాలా మందిని గుమ్మం తొక్కనివ్వడం లేదని తాజా వార్త!!

ప్రేమచంద్—తణుకు

కుచ్చెళ్ళు జీరాడు చీరకట్టి....ఆ సన్నివేశంలో జయచిత్ర అద్భుతంగా కనపించింది. ఎందు కంటారు?

నిర్మాత అదృష్టం బాగున్నప్పుడు ఎక్కడెక్కడ ఎంతెంత కండ పెరిగితే అందమో అంతంత పెంచుకుంటారు కొందరు తారలు. వెనకలూ ముందులూ ముచ్చటగా ఎదిగాయి చెయ్యేస్తే దానంతట అదే జారిపోతుందన్నంత అందంగా. ఆ సక్రమమైన పెరుగుదల వల్లే కృష్ణకుమారి కూడా అంతగా రాణించింది ఆరోజుల్లో పళ్ళు అన్నవి ఎలా వున్నా. జయచిత్ర కడు చక్కని నటికూడా!

మీ భావాల్లో ఏదో మార్పు వచ్చింది. ఎంత సర్ది చెప్పుకున్నా అది ద్యోతకం అవుతూనే వుంది. కాదనగలరా?

పదప్రయోగంలో కాస్త జాగ్రత్త పడ్డాను నిన్న మొన్నటిదాకా! అందుకే దక్కించుకో గలిగారు నన్నా ఎమర్జన్సీలో! భావాలూ భాషా కలిసి పరుగెడతాయింక తొలివయస్సు తొలి కౌగిలింతలా చూడండి! ఏది ఎలా రాయాలి అన్న ఆలోచన వచ్చిందా బుర్రకు, ఆ బుర్ర సరిగ్గా పని చెయ్యదా తర్వాత!

మంచితనానికి కొలబద్ద ఏది?

అది—పొందిన వాడు ఎంత తొందరగా తిరగ బడతాడు అన్నదాన్నిబట్టి వుంటుంది! ఆ కొలబద్ద పొడుగు యింతే అన్న థీరీ ఏదీలేదు!

ఎవరైతేనేం " ఆ కాస్సేపూ " అనిపిస్తే తప్పా?

మరీ కక్కుర్తి అయినప్పుడూ అవసరం అర్జంటుగా "లేచి" కూర్చున్నప్పుడూ తప్పని బుద్ధున్న వాడెవడూ అనలేడు!

మనస్సు వేరు, దేహం వేరు అనుకున్నప్పుడు, శారీరకంగా లొంగిపోయిన తర్వాత మానసికంగా కూడా లొంగిపోయినట్టే కదా?

ఎలా అవుతుంది? దేహం కాంక్షకు లొంగిపోవచ్చునేగాని మనస్సు మొగుడన్న వాడిమీదనే వుండి పోతుంది. ఒకడు అవసరం తీర్చేవాడు.మరొకడు శాశ్వతంగా పరి రక్షించేవాడు. ప్రేమా విశ్వాసమూ అన్నవి ఒకచోటనేవున్నా మానవ శరీరం గనుక అది మరో చోటును కోరుకోవచ్చును! అది కొందర్లో సహజం!

మగవాళ్ళను నమ్మకండి. మగవాళ్ళంతా అంతే అనను గాని చాలామంది అంతే అంది అనిత అమధ్య. ఆపిల్ల స్వానుభవాల్ని కాదనగలమా?

ఆ పిల్ల అనుభవాల్లోనూ ఆమాటల్లోనూ నిజం లేకపోలేదు. చాలా మంది మగవాళ్ళంతే. కాని గొర్రె కసాయివాణ్ణి నమ్ముతుందన్నట్టు ప్రవర్తిస్తారు చాలామంది అనితలు! కాగడా శర్మను నమ్ముతుందేమో అడగండి సిన్సియారిటీ అంటే ఏమిటో చూపిస్తాను!

ప్రభ నటించే పాత్రల్లో పాత్రలకు మించిన సుపీరియారిటీ కాంప్లెక్స్ ఏదో కనిపిస్తుంది. గమనించారా?

ఎప్పుడో గమనించాను. కనుకనే ఎంతటి అందగత్తెలయినా కొందరాడవాళ్లు అంతగా ఆకర్షించరు! పైగా బాధ పెడతారు !

కళ "తపస్సు" అయితే కళాకారుడూ సినిమాలకు చెందినంత వరకూ తమస్సు! చాలామందిది నడిమంత్రపు సిరి!

భోగి విరాగిగా మారేదెప్పుడు? విరాగి భోగిగా మారేదెప్పుడు?

మనస్సుముసలిదైపోయిన వాళ్ళతోనూ ఓపిక సన్నగిల్లి నీరసం కబుర్లు చెప్పే వాళ్ళతోనూ తప్పొప్పుల్ని గురించి ఛాందసపు నీతికబుర్లు చెప్పేవాళ్ళతోనూ స్నేహంచేస్తే ఎంతటి భోగి అయినా మూడు రోజుల్లో విరాగిగా మారిపోతాడు అసల్ది ఎక్కడుందన్నదికూడా మరచిపోయి! సరదాగా హుషారుగా ఎప్పుడు చూసినా కలకలా నవ్వుతూ తూరీగల్లా తిరిగే యౌవనాల సవ్వడి మధ్య ఒక్క గంటున్నా చాలు విరాగి కూడా భోగిగా మారిపోతాడు కాపు

(తరువాయి 11 వ పేజీలో)

ఎడిటర్ను మెయిల

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంరావుగారిమీద మీ అభిప్రాయం?

ఆంధ్రా హోమ్‌మినిష్టర్‌గా పున ప్పుడు పర్సనల్‌గా కలిశాను ఒకసా మహా ఉద్దండుడు. వ్యక్తిత్వంగ వాడు. రాగాపోగా ఇందిర వియంక మారిన తర్వాత లొంగిపోయాడ ఆ రాజకీయాలకు. సంజయ్ గాంధీ జోహార్లు కొట్టిన తర్వాత తెచు కున్నాడు చెడ్డపేరు! వాణిశ్రీ బావగార్ని తిరుపతి వెంకటేశ్వర స్వామివా కమిటీలో వేసిన తర్వాత పోగొట్టు కున్నాడు ఫిలిం పరిశ్రమ ప్రేమను!

ఎ. కె. పురుషోత్తమపాత్రో—విశాఖ

శర్మగారూ! మీరెప్పుడైనా ఓడ ప్రయాణం చేశారా?

అయిదారుసార్లు చేశాను ఎయిర్ కండి షన్డ్ రూమ్స్‌లో దిట్టంగా మందు దట్టించి! "ఓడలో నేనున్నానా! నా క్రింద ఓడ వుందా" అని అడిగాను మూడో రౌండు తర్వాత! మీరు పైవే

ఆలు మగలు

ఆత్మాభిమానాలకు చెందిన అపోహలు ఆత్మీయతగా రూపు దిద్దుకుని నాగేశ్వరరావు వాణిశ్రీలను దంపతుల్ని చేస్తుంది కథ. ఆత్మాభిమానాలకు చెందిన వ్యాత్యాసాలే చివరికి ఇద్దర్నీ దూరం చేస్తాయి. కన్నబిడ్డను తండ్రి తను తీసుకోగా, ఇల్లు విడిచి వెళ్ళిపోయిన కథానాయకి కడుపులో వున్న బిడ్డను పెంచి పెద్దచేసి ఇంజనీరుగా తయారు చేస్తుంది. పెరిగి పెద్దవాళ్ళయిన బిడ్డల ప్రేమకథలు సరికొత్త వెరైటీ యీ చిత్రంలో! నారాయణరావు, లక్ష్మీకాంత్, రోజారమణి, వగైరాలు కడు చక్కని గ్లామర్‌ను సృష్టించగా, ఆ బిడ్డల తల్లిదండ్రులుగా అక్కినేని వాణిశ్రీలు అసాధారణంగా రాణించారు. నటిగా వాణిశ్రీ పరాకాష్టతకు చేరింది. అక్కినేని నవయువ సోయగాల్ని చాలాకాలం తర్వాత ప్రేక్షకులు యీ చిత్రంలో చూస్తారు. పెరిగి పెద్దవాళ్ళయిన బిడ్డలు ప్రేమ కధల్లోపడి తెచ్చిన ప్రోబ్లమ్స్, వాటిని తల్లిదండ్రులు పరిష్కరించిన విధానమూ రసహృదయులకు కడు చక్కని విందు. చలపతిరావుసంగీతమూ,పాటలూ చాలా బాగున్నాయి. టెక్నికల్‌గా మంచి స్టాండర్డ్సును చూస్తాం.

నిర్మాత శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు నుంచి వచ్చిన రజతోత్సవ (25 సంవత్సరాల నిర్మాణ కాలంలో) చిత్రమిది. శ్రీసుబ్బారావుతో పాటు దర్శకులు తాతినేని రామారావు ప్రత్యేక అభినందనకు అన్నివిధాలా పాత్రుడు.

జ

వాగేశ్వ

మీకు?

సీలో అపర్ణ

కనిపిస్తున్నాయి అన్నాను

చోట ఛాయాదేవి కనబడితే—దంపి నమ్మకి దొక్కిందేదక్కుడన్న ఆశతో ఛీ నోర్ముయ్ పాపం అది పడుచుపిల్ల అందావిడ! అలాగే ఏదో జరిగుంటుంది మీ బుర్రలో! లేకపోతే జయచిత్రలో నాగేశ్వర్రావు కనిపించడం ఏమిటి!!

సత్యనారాయణ—అల్లీనగరం

లౌ యీజ్ బ్లయిన్డ్ అన్నారు పెద్దలు. అపూర్వోక్తిమీద నాకు నమ్మకంలేదు. ఏమంటారు?

ఇంగ్లీషు వద్దు మనకి. తెలుగులో మాట్లాడుకుందాం. ప్రేమవేరు. కామం వేరు. ఇంగ్లీషులో కామాన్నికూడా ప్రేమగానే వాడేస్తూ వుంటారు. కనుక ప్రేమకు ఆ అపనింద వచ్చింది.కామం గుడ్డిదే. లేకపోతే "అది" ఇంకొకడిది అని తెలిసికూడా ఎగిరి మీదపడ్డంగాని, ఎత్తుకు పోవడంగాని ఎలా జరుగుతుంది? సో—కామం యీజ్ బ్లైన్డ్! నాట్ లౌ! ప్రేమ గుడ్డిది ఎప్పుడూ కాదు. ప్రేమ అన్నది కళ్ళు తెరుచుకునే వుంటుంది. ఆ కళ్ళు ఎప్పుడూ ఆ వ్యక్తి సుఖాన్నీ భవిష్యత్తునే కోరుకుంటాయి! దానికే మన సినిమావాళ్ళ

నిర్జ

లేదా ఆశీర్వాదం ...

పిచ్చి తండ్రీ! ఏ తేదీని? ఏ నెలకో? ఏదీ రాయకుండా యిలారాస్తే ఎలా రాగలను? ఎలా ఆశీర్వదించగలను? శుభలేఖ అన్నది వేరే ఏదీ చేరలేదు! సారీ! అమ్మాయికి మంచి పువ్వుల లంగాకట్టి షిఫాన్ పిల్కు జాకెట్టు వేసి మూణ్ణెల్లపాటు మరింతగా తిండి పెట్టి ఓపికుంటే మూడుపూటలూ, లేవా రాత్రి బాగా సుఖపెట్టి సంతోషపెట్టి పండంటి బిడ్డని కనండి తొందర్లోనే! మీ దంపతులకు నా శుభాశీస్సులు!!

కె. పురుషోత్తమపాత్రో—విశాఖ

అనుకున్నట్టు జనతాపార్టీ విజయం సాధించింది. "చూస్తాం వీళ్లెంతకాలం పరిపాలిస్తారో"అంటున్నారు వ్యంగ్యంగా కాంగ్రెస్ వాళ్ళు! మీ అభిప్రాయం?

కాంగ్రెస్ అన్నది సుభాష్ చంద్రబోస్‌ను వెలివెయ్యడంతో వన్‌ఫోర్తు చచ్చిపోయిందానాడు, జయప్రకాష్ కాంగ్రెస్‌లోంచి బయటకు వచ్చేసి సోషలిష్టుపార్టీ పెట్టగానే మరో వన్‌ఫోర్తు చచ్చింది! నెహ్రూ తర్వాత కామరాజ్ నాడార్ "కింగ్ మేకర్"

ముఖ్యమో

ముఖ్యం!

జనతాపార్టీ సుస్థిరంగా పాలన చేయగలదని నా నమ్మకం. ఏమంటారు?

జగ్‌జీవన్‌రామ్ మీద నాకు నమ్మకం లేదు. ఇన్‌కమ్‌టాక్సు కట్టడం మరచిపోయినవాడు జనతాని మరచిపోయి ఇందిరా కాంగ్రెస్‌లో చేరలేడా రేపు!!

సిత గీత దాటితే చిత్రంలో కవిత స్నానం ఘట్టం కడు రమ్యంగా వుంది. మీరు చూశారా?

కాళ్ళు అంత సన్నంగావుండేపిల్ల ఎంతసేపు స్నానంచేసి ఏది చూపించినా నాకంత "యిది" కలగదు! ఆర్నెల్లు ఆగండి—అప్పటికి పుంజుకుంటాయి కాళ్ళు కాస్తబరువుల్ని. అప్పుడడగండి బలేబాగుంది అనగలను! అంతవరకూ పెళ్ళాంపుట్టింటికెళ్ళినప్పుడుకాస్మటిక్స్ ప్రోవగాండా కొచ్చిన "ఫలానాఆయిల్" కంపెనీ పిల్లలే గుర్తుకొస్తారు నాకు! ఓ రోజున ఓ పిల్ల వచ్చింది. పొడుగ్గా

(తరువాయి 10 వ పేజీలో)

యుద్ధం
ప్రధానమంత్రి ప్రకటిం
యుద్ధం రాగానే ప్రెసిడెంటు ఎమర్జన్సీ ప్రకటించాలి. ప్రజలూ ప్రతిపక్షాలూ సహకరించాలి. ప్రధాని ఆశయం మేరకూ ప్రెసిడెంటు ఆర్డర్సుమేరకూ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సూ యుద్ధంచేస్తాయి. సమాచార శాఖగాని పత్రికలుగాని ఎప్పటి వార్తలప్పుడు అందిస్తూ వుంటాయి. ఇదంతా బాగుంది. కాని డిఫెన్స్ మినిష్టర్ అని ఒకరుంటారే, ఆయన డ్యూటీ ఏమిటి? అని ప్రశ్నించాడు ఒక ఆకతాయి పాఠకుడు యీమధ్య కాగడా శర్మని!

"యుద్ధం ఎలా జరుగుతోందో ఎంతబాగా జరుగుతోందో ఓడిపో తున్నామో గెలుస్తున్నామో మనలాగే ప్రభుత్వంలోంచి కూడా చూడ్డానికి ఒకరు కావాలి. అందుకోసమే ఆ "పోస్టు" అని నా ఉద్దేశం" అన్నాడు కాగడాశర్మ! నిజానికి ఆ మంత్రి చేసే దేమిటన్నది గత రెండు యుద్ధాలు చూసిన తర్వాత కాగడాశర్మకి తెలియలేదు.

... ప్రయుకు!

ఆయనపేరు అమృత్ నహతా! హిందీలో "కైసాకుసీ కా" అనే చిత్రం నిర్మించాడాయనకొన్నిలక్షల వ్యయంతో.

"ఇది జాతికి ప్రయోజనాత్మకమైన చిత్రం" అని ఆయన విశ్వాసం. ప్రజా సామాన్యానికి వారి విధులను గురించీ హక్కులను గురించీ వివరించారట కథా కథనంలో ఆయన. ఇందిరాగాంధీ విధించిన "ఎమర్జన్సీ"కి ముందు తయ్యారైన "సందేశాత్మక" చిత్రమిది. ఎమర్జన్సీ విధించ బడగానే యీ చిత్రం ప్రింటుమా నెగిటివ్‌నూ స్వాధీనం చేసుకుంది ప్రభుత్వం.

1975 ఏప్రిల్ 19న ఆయన సెన్సారు బోర్డుకు చూపించారు చిత్రాన్ని. తర్వాత ఆ చిత్రం "రివైజింగ్ కమిటీ"కి పంపబడింది. రివైజింగ్ కమిటీ బోర్డుకు చెందిన ఛైర్మన్, మెజారిటీ సభ్యులు ఆ చిత్ర ప్రదర్శనకు ఆమోదించినట్టుగా వెల్లడించారని అంటూనే ఆయన చిత్రాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించారట వారి ఆమోదం కోసం. యీలోగా ఎమర్జన్సీ వచ్చింది. చిత్రం ప్రింట్లూ నెగిటివూ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. నిర్మాత నహతా సుప్రీమ్ కోర్టుకు పోయాడు;

...ప్రసం
...సలో. ఒక
...ంద రోజులు నడవడం అంటే ...టలు కాదు అని ప్రశంసించారు అగ్రాసనాధిపత్యం వహించిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి. కాగా ఆ చిత్రం ఒక్క సెంటర్లోనే వందరోజులు నడిచిందన్నది అర్థమైంది సభాసదులకు!

సిరిసిరి మువ్వ చిత్రం చాలా రసాత్మకమైన చిత్రం. కావ్య శిల్పం కనబడ్డ చిత్రం శ్రీ విశ్వనాధ్‌కు (దర్శకుడు) ఒక నవరత్న ఖచిత కిరీట మా చిత్రం. సందేహంలేదు. సంగీతాన్ని నాట్యాన్నీ ఆవేశాన్నీ ఉద్రేకాన్నీ అన్నిటినీ సమపాళ్ళలో మేళవించుకోగలిగిన ప్రతిభాశాలిం దేశం చూసింది. చిత్రాన్ని మెచ్చుకుంది. నిజానికి నవరసాత్మక చిత్రం. కాదన లేరెవరూ!

ఒక్క సెంటర్లోనే శతదినోత్సవం జరుపుకుంది అని చెప్పవలసిన పనిలేదు. "గంగిగోవు పాలు గంటెడైనను చాలు"ను! ఆ తర్వాత ఉపన్యసించిన గొల్లపూడి మారుతిరావు దాశరధి బోరు కొట్టించేశారు సభను. ఒక్క షావుకారు జానకి (ప్రైయజ్ డిస్ట్రిబ్యూటర్) మాత్రమే విపరీతంగా ఆకర్షించింది సభను.

ఆమె ఇంగ్లీషులో ఫారన్ యాక్సెంటుతో మట్లాడతూ అచిత్రకథా కథనాన్ని

భరాటాలు

...తిభా దర్శకుడి కావ్య
...స్తుంటే సభ హర్షధ్వానాలు
...సార్లు కాగడా శర్మతో

గొల్లపూడి తర్వాత దాశరది ప్రసంగం. అప్పటికే సగం సభ వెళ్ళిపోయింది. షావుకారు జానకి మెమెంటోలు అందిస్తుంది అనగానే మరో నారాయణరెడ్డిగారు లేరు గదా అన్న సంతృప్తితో చప్పట్లు కొట్టి మెల్లిగా జారుకున్నారు మరో పలువురు!

శతదినోత్సవాల్లో ముందుగా ఆచిత్రంలో నటించిన నటీనటులూ దర్శకుడూ వగైరా మాట్లాడతారని వస్తారు సభికులు. అందుకు భిన్నంగా వేదిక తయారైతే సభికులుండరన్నది మరోసారి గుర్తుంచుకోవాలి ప్యూచర్ శతదినోత్సవ చిత్ర నిర్మాతలు!

శ్రీమతి జానకి మెమెంటోలు యిచ్చేసిన తర్వాత ఆ చిత్రంలోని నటీ నటులు మాట్లాడారట.కాని యెందరున్నారు సభలో!! పుల్లయ్యగారు వెళ్ళిపోయారు, రాజాగారూ వెళ్ళిపోయారు, రెడ్డిగారూ వెళ్ళిపోయారు, కాగడా శర్మ వెళ్ళిపోయాడు!!!

పసిపాపతో బాటు కథనుకూడా చంపేశాడు బాపూ!

...గర చిత్రవారి "స్నేహం" ... ఒకనాడు తారాచంద్ బర్...తీసిన "దోస్తీ"కి అనువాదం. ...త్యా ఎంతో అమృతోపమానం ...రుణాత్మకంగా చిత్రించారా చి... బాపూ దర్శకత్వంలో వచ్చిన అనువాద చిత్రం అంతకంటె ... బాగుంది. అనువాదమంటే ...డ డబ్బింగ్ అనికాదు మా...ం. ఆ కధకు కాపీమాత్రమే. పద్దెనిమిదివేల నిడివిగల "స్నేహం" చిత్రాన్ని నిర్దాక్షిణ్యంగా ...నాలుగువేల అడుగులకు కట్ చేసి ...య్యవచ్చు. చాలా సన్నివేశాలూ ...ఘటనలూ పాతజ్ఞాపకాలూ చర్విత చర్వణం పిష్టపేషణంగా తయారయాయి!

కథకు నాయకులు యిద్దరు. యిద్దరూ యువకులే. ఒకడు కుంటి. ఒకడు గ్రుడ్డి. గుడ్డివాడికి చిన్నప్పుడు ఎంతో ప్రేమతో చూసుకున్న ఓ అక్క వుండేది. కుంటివాడికి ఆతణ్ణిగురించి కలలుకన్న తల్లివుండేది. గుడ్డివాడు మంచి గాయకుడు. కుంటివాడు అతడి సహాయంతో చదువుకుని పైకొచ్చాడు. తర్వాత కథ అటూ యిటూ మలుపులు తిరుగుతుంది. అన్ని మలుపుల్లోకీ యీ యిద్దరికీ మధ్యలో తటస్థపడ్డ ఒక పసిపాపకథ — కథనం మొత్తానికి కన్నీటి గాథ. యీ యిద్దరికోసం కలవరించి కలవరించి ఆపాప చచ్చిపోయిన తర్వాత ఏపాత్రమీదా సానుభూతి మిగలదు ప్రేక్షకుడికి. నిర్మాత మీదా ...కుడిమీదా ...కుడిమీదా ఆసలే మిగలదు. మిగిలి ఏమైనా యీ చిత్రం హిట్ అయితే అది కేవలం యీ చిత్రంలోని గొప్పదనంవల్ల కాదు. కేవలం అది డబ్బు పెట్టిన వాళ్ళ పురాకృత పుణ్యం!

గుడ్డివాడి పాటలూ కుంటివాడి చదువూ అన్నీ బాగానే వున్నాయి. శర్మ మాష్టారుగా ముక్కామల మనస్సుల్లో మిగిలిపోతాడు. గుడ్డివాడి అక్కగా (నర్సు) మాధవిని మరోసారి "ముత్యాలముగ్గు"లో సంగీత స్థానంలోకి తెచ్చాడు దర్శకుడు బాపు. కొత్తవాళ్ళని పాతవాళ్ళకంటె గొప్ప స్థాయిలో చూపించడానికి ఆయనకు ఆయనే తగును! జోహార్లు! అంతగా అందగత్తెకాకపోయినా అపురూపంగా ఆకర్షిస్తుందీ పిల్ల నటనలోనూ విగ్రహంలోనూ కూడా. రావుగోపాల రావును ఎలా ఏ పాత్రలకు ఉపయోగించుకోవాలో బాపూకు తెలిసినట్టు చాలా మందికి తెలియదు! రావు గోపాలరావుకు "ముత్యాల ముగ్గు" తర్వాత మరో లైఫ్ యిందులోని పాత్ర. కడు చెడ్డవాడే గాని మంచివాడు. మంచివాడైనా చెడ్డతనం పోదు! అదీ పాత్ర!

ప్రధానలోపం;.... ఎందరో నటించారిందులో. కనీసం గుడ్డివాడుగా నటించినదెవరో కుంటివాడుగా నటించినదెవరో అదిపత్రికలవాళ్ళకికూడా తెలియదు! ఇంక పైకెలా వస్తారు కొత్తవాళ్ళు? ఆలోచించుకోవాలి నిర్మాతలూ—దర్శకుడూ!

ఏపాత్రఎవరో తెలియనప్పుడు ఎవరు ఎవరు అని ప్రేక్షకులు ఒకర్ని ఒకరు అడుక్కుని చావాలే తప్ప ఆయన తెచ్చిన నటీనటులకు విలువ ఏకోశానా నిలబడదు. అందుకు చెందిన పబ్లిసిటీలేదు. అది ఆయా నటీనటుల ఖర్మ— అదృష్టం కలిసొచ్చికూడా!!

పాటలు మధురంగా వున్నాయి. ఎన్నిసార్లయినా వినవచ్చు. హాస్యం బాగుంది. కొన్నిచోట్ల మరీ "రిపీట్" ఆయింది!



ఆడది ఎంతో కొంత అవకాశమిస్తే తప్ప మగాడు గబుక్కున తొందరపడడు. తలుపు చాటునుంచి నిశ్శబ్దంగా నిలబడి నాలుగు పార్లు కళ్ళల్లో కళ్ళుపెట్టి చూస్తేనో పనిగట్టుకుని గుమ్మానికెదురొచ్చి తప్పుకో బోయినట్టు నటీస్తూ కాస్త తగిలేలా "డేష్" కొడితేనో, ఆతర్వాత జరిగే సంఘటనలు యివి. ఒప్పుకుంటుందన్న ధైర్యం లేకపోతే చేతులు పట్టుకోవడం దాకా వెళ్ళదు. పట్టుకున్న చేతులు విడిపించుకునేందుకు పెనగులాడకపోతే వెంటనే పసిగట్టెయ్యవచ్చు ఆ ఒప్పుకోలు సంగతి! యీ పిల్లఎవరన్నదీ జగ్గయ్యకీఅవకాశమెందుకిచ్చిందన్నదీ "బంగారుబొమ్మలు"లో తెలుస్తుంది!

గత ప్రభుత్వంలో ఫిలిం పరిశ్రమ బ్రతుకు

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగావున్న పదకొండు సంవత్సరాల్లో పరిపాలనా యంత్రాంగం ఎంత పటిష్టంగా సజావుగా సాగిందో చెప్పడానికి చక్కని నవ్వు వచ్చే గొప్ప ఉదాహరణ!

రెండేళ్ళక్రితం ఇరాన్‌లో ఒక ఫిలిం ఫెస్టివల్ జరిగింది. ఆ ఫెస్టివల్‌కు భారత దేశం నుంచి కూడా చిత్రాల్ని ఆహ్వానించింది ఇరాన్ ప్రభుత్వం. పద్మాలయావారు తీసిన "మోసగాళ్ళకు మోసగాడు" చిత్రాన్ని అప్పటికే పదిరీళ్ళలోకి కుదించి ఇంటర్నేషనల్ మార్కెట్ కోసం రెడీ చేసుకున్నారు. భారత సమాచార శాఖ మంత్రిత్వపు ఆమోదంమేరకు మోసగాళ్ళకు మోసగాడు ఇంగ్లీషువెర్షన్నిఇరాన్‌కు పంపడానికినిశ్చయించుకుంది పద్మాలయా. సమాచారశాఖ సలహా మేరకు ప్రింటును ఎఫ్. ఎఫ్.సి. కి అందజేసింది. ఎఫ్.ఎఫ్.సి. ప్రింటును భారత ప్రభుత్వ సమాచార శాఖద్వారా ఇరాన్‌కు పంపించింది.అక్కడి ఫిలిం ఫెస్టివల్‌లో ఆ చిత్రం ప్రదర్శించబడింది. అనేక స్థానిక పత్రికలు ప్రశంసించాయి కూడా.

ఫెస్టివల్‌లో ప్రదర్శన అయిపోగానే ఇరాన్ ప్రభుత్వం ఆ ప్రింటును సరాసరి మద్రాసులోవున్న పద్మాలయాకు పంపించేసింది. కాని ప్రింటు వచ్చి కష్టమ్స్‌లో వుండడం సహజం గనుక తెచ్చుకుందుకు వెళ్ళారు పద్మాలయావారు.

ప్రింటు పద్మాలయా వారికి యివ్వడానికి కష్టమ్స్ వారు ఒక అభ్యంతరం తెలిపారు. "ప్రింటు వెళ్ళినప్పుడున్న తూకానికీ యిప్పుడు తిరిగి వచ్చినప్పుడున్న తూకానికీ తేడా కనిపిస్తోంది. వెయిట్ తగ్గింది. కాగా యిది మీ ప్రింటే అని మీరు రుజూ చేసుకోగలరా" అని!

నిర్మాత శ్రీ హనుమంతరావు ఓ నవ్వు నవ్వి "బాక్సులోంచి బయటకు తీసి చూపిస్తే చెప్పగలను గాని బాక్సులో వున్నదేమిటో నన్ను రుజూచెయ్యమంటే నేనెలా చేస్తాను?" అన్నారు. కాగా ప్రింటు యివ్వడానికి నిరాకరించారు కష్టమ్స్‌వాళ్ళు.

నిర్మాతలు సమాచారశాఖకు వ్రాశారు. సమాచారశాఖ ఎఫ్. ఎఫ్. సి. కి రాసింది, ఎఫ్. ఎఫ్. సి. కష్టమ్స్‌కు రాసింది కథేమిటని! కష్టమ్స్ టెహరాన్‌కు (ఇరాన్) రాసింది "యీ ప్రింటు పద్మాలయాదేనా? వెయిట్ ఎందుకు తగ్గింది"? అని!

టెహరాన్ ప్రభుత్వం ప్రింటు పద్మాలయదేననీ పద్మాలయావారు టిన్‌రోల్స్‌లో పంపిస్తే తాము కొన్ని టిన్‌రోల్స్ (డబ్బాలు) మిస్ అయినందున అట్టపెట్టెల్లో పంపించామనీ. కాగా బరువు తగ్గడం సహజమనీ! ఆ కాపీ పద్మాలయాకు కూడా చేరింది. పద్మాలయావారు మళ్ళీ కష్టమ్స్‌కు వెళ్ళారు తమ ప్రింటు తెచ్చుకుందుకు.

"ఇది మీ ప్రింటే,అది రుజూఅయింది. మీరు పట్టుకుపోవచ్చు. కాని యీ రుజూ తేలడానికి రెండేళ్ళు పట్టింది గనుకా యీ రెండేళ్ళూ యీ ప్రింటు మా కష్టమ్స్‌లో వుండిపోయింది గనుకా రూల్సు ప్రకారం 4 వేలు డెమరేజ్ కట్టి ప్రింటు తీసుకు వెళ్ళండి" అన్నారు కష్టమ్స్‌వాళ్ళు!

మరోసారిస్తంభించిపోయారునిర్మాతలు!

"మీ కారణంగా లేటైనదానికి మేమెందుకు డెమరేజ్ కట్టాలి? ఆ మాటకొస్తే ఇంతకాలంగా ప్రింటు ప్రదర్శనలకు ఉపకరించకుండా పోయినందుకు మీరే (ప్రభుత్వం) మాకు నష్టపరిహారం యివ్వాలిగా?" అన్నారు నిర్మాతలు!" "అదేమో మాకు తెలియదు-మారూల్సు అంతే. డెమరేజ్ 4 వేలు కట్టండి.లేకపోతే ఆక్షన్ వేసేస్తాం" అన్నారు కష్టమ్స్ వాళ్ళు.

ఆక్షన్‌లో ఆ ప్రింటు మరొకరు ఎవరైనా పాడుకున్నా అది అతగాడికి వేస్టు ఫిలిమే అవుతుంది తప్ప తన ఎక్కడా ప్రదర్శించుకోలేడు. సరా...

(తరువాయి 15 వ పేజీలో)



అయ్యగారు ఆఫీసు కెళ్ళారు.ఇంటికొచ్చి సినిమాకి తీసుకెడతానన్నారు. అయ్యగారి... లేటుగా వచ్చేప్పటికి అమ్మగారికి పైనున్న కుర్రాణ్ణి చూసి పొగలూ సెగలు రేగాయి. తనుగా పోలేదు. చూసి చూసి అతడే వచ్చాడు. "ఎమర్జన్సీ" అం... దేహం, అరెస్టుచేసేశాడతడు! "అసలుకంటె వడ్డీ తీపి" గనుక యీ పరపురుష... స్పర్శలోని ఆడదాని ఆనందాన్ని "సీతగీత దాటితే"చిత్రంలో కవితలో చూడవచ్చు...

అన్నీపోయాయి ఆధీనంలోంచి! ఇంక మిగిలిందేమిటి అద్వానీకి?

జనతాపార్టీ అధికారంలో వచ్చింది. శ్రీ అద్వానీ సమాచారశాఖ మంత్రి అయారు, ఆనందం అను... భవించి నీరసంగా వచ్చాడు ఒక పా... కుడు కాగడా శర్మ దగ్గరకు.

"ఆయన, రేడియో ప్రభుత్వాని... ఎంత ఉపకరిస్తుందో ప్రతిపక్షాని... (కాంగ్రెస్‌కి) అంతే ఉపక... స్తుందన్నారు, అలాగే జరుగుతోంది అలాగే టెలివిజన్‌కూడా కేవల... ప్రభుత్వ ప్రోపగాండాకే కాదు. ప్ర... పక్షాలకు కూడా చెందుతుంది అన్నారు అందుచేత రేడియోగాని టెలివిజన్ గాని ఆయన అధీనంలో అయనకోస... గాని ఆయన ప్రభుత్వంకోసం గా... లేనట్టేగా? అలాగే పత్రికలకు పూ... స్వాతంత్రం యిచ్చేశారు ఆయన ఇక ఆయన డైలీ డ్యూటీ ఏమిటి?" అన్నాడు ఆ పాఠకుడు కాగడాశర్... ముఖంలోకి చూస్తూ!

"తను కూడా మనలాగే రేడియో వినడమూ, టెలివిజన్ చూడడమూ పత్రికలు చదువుకోవడమూ మాత్రమేనని జవాబిచ్చాడు కాగడా శర్మ! చప్పట్లు కొట్టాడు ఆమిత్రుడు...

ఎడిటర్సు మెయిల్

(7వ పేజీ తరువాయి)

వుంది. నక్కలావుంది. ఎంత నక్కలావున్నా ఏదో "యిది" కనిపించింది ఆ పొడుగులోనూ చీరకుచ్చెళ్ళలోనూ! యీ "ఆయిల్" వాడి చూడండి అంది. రేటు 2 - రూపా

సీత గీత దాటితే?

ఈ టైటిల్‌ను బట్టి ఊహించుకోవచ్చు ఇందులో వున్న కధ యేమిటో! కాని యీకధ మన ఊహలకు భిన్నంగా నడుస్తుంది. భర్త క్షణం తీరిక లేక వయస్సులో వున్న భార్యను సుఖ పెట్టలేని పరిస్థితులలో, ఆ భార్య భర్తను ఎంత ప్రేమిస్తున్నా క్షణికోద్రేకంలో పడిపోయి పరాయి మగవాడి కౌగిల్లోకి చేరిపోతే ఆ తర్వాత జరగాల్సిన కధ మనం ఊహించుకున్నట్టుగా సాగదు. ఆ భార్య కౌగిలింత వరకే తప్పు చేసింది. అంతలోనే భర్త వచ్చేసాడు, అంతకు ముందే ఆ భార్య తనభర్తవల్లనే గర్భవతి అవుతుంది. పుట్టిన బిడ్డ తనదికాదని సందేహిస్తాడు భర్త. శాంతం, సహనం, ఆతనితత్వాలు. భార్యను పల్లెత్తుమాట అనడు. తనలో తాను కృంగిపోతాడు. ఆ భార్యను కౌగిలిలోకి లాక్కున్న పరాయి మగాడికి భగవంతుడే ప్రాయశ్చిత్తం విధిస్తాడు. భార్య పవిత్రతనూ క్షణికోద్రేకాన్నీ రెండింటినీ కూడా గుర్తిస్తాడు కధానాయకుడు. బిడ్డను అక్కున చేర్చుకుంటాడు. భార్య రెండు చేతులూ జోడించి భర్త పాదాలమీద వాలిపోతుంది. కధ సులువుగా రాసేశాము యిక్కడ. కాని తెరమీద చాలా క్రిటికల్‌గా నడుస్తుంది. కధగానీ సంఘటనలుగానీ వాస్తవికతకు ఎంత సన్నిహితంగా నడుస్తాయో నటీనటులు అంత ఉన్నతోన్నతంగా పాత్రల్ని సృష్టించారు. దక్షిణాది మహా నటులకు మించిన మహానటుడుగా భాసించాడు కధానాయకుడుగా శ్రీధర్. కధానాయకిగా తొలి ఘట్టాల్లో కవిత ఎంత అందంగా కనపడిందో క్లిష్టతరమైన ఘట్టాల్లోనూ, పతాక సన్నివేశంలోనూ అంత సమున్నతంగానూ రాణించి అయ్యో పాపం అన్న బాధకు చెందిన ప్రేక్షకుల కన్నీటిలో ఆనందానికిచెందిన ముద్రలు కూడా విపరీతంగా గుద్దిపారేసింది. నూతన నటుడు చక్రపాణి వై. విజయ "పకపకల" గవర్రాజు, సాక్షి రంగారావు తదితరులూ కడు చక్కగా రాణించారు. అట్లూరి పూర్ణ చంద్రరావు సమర్పించిన చూడదగిన యీ చక్కని చిత్రానికి దర్శకుడు శ్రీధర్. పెళ్ళికానుక తర్వాత మరో నవరస భరితమైన చిత్రమిది. పాటలు బాగున్నాయి. సాంకేతిక విలువల్లో లోపం లేదు.



నవ్వు వేరు. నిర్మలత్వం వేరు. నవ్వే ప్రతిపిల్లా నిర్మలమైన మనస్సున్నదని అనుకోకూడదు. నిర్మలంగా కనిపించే ప్రతి ముఖమూ పవిత్రమైనదనీ అనుకోకూడదు. మనస్సు మంచిదే అందరిదీ కూడా. వచ్చే చిక్కల్లా శరీరం వల్లా దాని కోరికలవల్లే వస్తుంది. ఇలా చెప్పి శరీరానివిగాని దాని కోరికలది గాని తప్పనలేము! ఇంతింత చక్కటి నవ్వు నవ్వగల పిల్లలు, కళ్ళల్లో యింతింత పవిత్రతను పొంగించగల పిల్లలు, దేహం డిక్లేర్ చేసే ఎమర్జన్సీ కారణంగా ఎన్నెన్ని పరిస్థితులకు లొంగిపోతారన్నది "సీతగీత దాటితే" చిత్రం నిరూపిస్తుంది మనకు! ఆ చిత్రంలో అనూహ్యంగా నటించిన కుమారి కవిత!

యలంది. అవసరాన్నిబట్టి నేను యాభై చూపించాను రెపరెపలాడిస్తూ. నవ్వుతూ వచ్చింది లోపలకు! అంతే సంగతులు!! అది అవసరం!! అందుకే చెబుతాను కోరికున్నవాడికి ఆడదైతే చాలునని!

అన్నా డి.ఎం.కె. జనతా పార్టీకి సపోర్టు చేస్తుందట! దీనిపై మీ కామెంట్?

అది చదివిన వెంటనే పదిహేనుగురు జనతా మంత్రులకు పదిహేను టెలిగ్రాములు యిచ్చేశాను నేను "సిగ్గన్నది ఆయనకైనా వుండాలి మనకైనా వుండాల"ని!

పెమ్మరాజు రామకృష్ణ—ఉండి

శ్రీ కృష్ణుడికి ఎందుకు మీసాలుండవు?

మగవాడి మీసాలన్నవి ఆడదాని కోరికను బట్టి పెరుగుతూ వుంటాయి పుల్లట్ల కోసం ఊర బెట్టిన మిరప్పిండిలా! "అమ్మో! ఛీఛీ! గుచ్చుకుంటోంది" అంటుంది ఒక్కొక్క ఆడది గెడ్డం రాపిడిని తోసిపారేస్తూ. ఇంకొకత్తెకు ఆ రాపిడే కావాలి! సత్యభామలకు గెడ్డం రాపిడి కిట్టి వుండదు! హిప్పీలాగ జుట్టు తెగ పెంచుకుంది గదా అవి నేను ఓ అమ్మాయి దగ్గరకు పోయాను లుంగీ ఒకటి కొనిచ్చి. అంతా సవ్యంగానే సాగింది గాని గిసుకోవి గెడ్డాన్ని మాత్రం దూరంగా తోసేసింది ఆజుట్టంతా నాచేతిలో వున్నా కించిత్తుకూడా "అమ్మో! నొప్పి" అనకుండానే!!

ఒట్టుకీ బెట్టుకీ తేడా ఏమిటి?

ఒట్టన్నది అబద్ధంగా భావించమని హెచ్చరిస్తూ మనం యిచ్చే ఒకరకమైన ప్రోమిస్ బెట్టు అన్నది తన వయస్సునీ అనుభవాల్నీ దాచుకుంటూ గట్టిగానొక్కి మన్ని నమ్మించడానికి చేసే ఒకరకమైన ట్రిక్!!

వై. వి. ఎస్. శర్మ—గుడివాడ

తొలిరేయి, తొలిరాత్రి అంటారు అంతకు మించిన సుఖం లేనట్టుగా! నేను ఒప్పుకోలేను. తొలిసారి దొరికింది ఎవరైనా సుఖంగానే వుంటుంది నాకు. ఏమంటారు?

తనది కానిది దొరికినప్పుడు చెప్పేది మీరు చెబుతున్నది. తొలిరేయి తొలిరాత్రి అన్నది తొలిభార్యాభర్తల సమాగమానికే అన్వయిస్తారు మన వాళ్ళు. భార్య అన్నది ప్రేమాభిమానాలతో వికసించిన పుష్పమై వాంఛలతో దహించుకుపోయేదైతే ఆతొలిరేయి జన్మజన్మలకూ అలాగే వుంటుంది. ఏదో అమ్మానాన్నా చేశారు యిది యింతే కాబోలు అన్న తొలిరేయికన్న మర్నాడు ఆమె స్నానానికి పోయినప్పుడు వాళ్ళమ్మను పట్టుకుని రుద్దించిపారేస్తే దొరికేదే అసలు సిసలైన హాయైన రేయి!

బంగారక్క

ఈ మధ్య వచ్చిన కొన్నిచిత్రాలు దర్శకుడు దాసరి మేధా సంపత్తిని దెబ్బతీసాయి. ప్రారంభమే తప్ప గమ్యమూ లక్ష్యమూ లేని కొన్ని కధలకుకర్త అయి కూర్చున్నాడు. ఏది చెప్పాలనుకుంటాడో చివరికి అక్కడకు వెళ్ళడు. "బంగారక్క" అలాకామ. ప్రారంభంలో ఏది ఉద్దేశించాడో ముగింపు వరకూ కధను అకంటిన్యూయిటీ ఆఫ్ థాట్‌తోనే నడుపుకు పోయాడు. ఓ పిల్లకు వయసొచ్చింది. ఒళ్ళొచ్చింది. అవయవాలన్నీ బ్రహ్మాండంగా పెరిగాయి. ఎదిగాయి. వచ్చిన చిక్కల్లా తనలో పెరిగిన ఆ సౌష్టవాలన్నీ ఆ స్త్రీత్వమంతా ఎందుకు పనికొస్తుందో ఆమెకు తెలియదు. ఒళ్ళొచ్చిందే గాని మానసికంగా పెరగలేదు. పెళ్ళాడిన మొగుడు ఆమెను అడవినిగా, అంటే తన మగతనానికి పనికొచ్చేదిగా తీర్చి దిద్దుకునేందుకు కధాంతం వరకూ కుక్కచావు చస్తాడు. చివరికి వివిధమైన సైకాలజికల్ సంఘర్షణలెన్నో తటస్థపడ్డాక ఆపిల్లలో స్త్రీత్వం విజృంభిస్తుంది. 'అసల్ది' బయట పడుతుంది. అన్నిఅర్థమై భర్త రాకకొరకు నిరీక్షిస్తూ పట్టెమంచం మీద ఓ కాలు పైకెత్తి వెల్లకిలా పడుకున్న పెళ్ళాంమీద అర్జంటుగా పడిపోతాడు మొగుడు ప్రేక్షకుల్ని కాస్తంత సస్పెన్స్‌లో పెట్టి! కధ చాలాబాగుంది. అనేక సందర్భాలలో దర్శకుడి భావనా శక్తికి జోహారు చెయ్యొచ్చు. అవన్నీ వర్ణించడానికిక్కడ చోటు చాలదు.

ఒళ్ళొచ్చిన పిల్లకు మనసు ఎదగలేదంటేనూ, వాంఛలు రగల లేదంటేనూ అందుకు గాను మొగుడన్నవాడు కొన్ని ఇబ్బందులు పడ్డాడంటేనూ కొంతసేపు చూడగలం. కానీ కధ నడిచిన రెండున్నర గంటలసేపూ ఆ బాధనే ప్రేక్షకుల్ని కూడా పడమని దర్శకుడు ఆశించివుంటే అందుకు ప్రేక్షకులు సిద్ధంగావుండరు! భరించరు!

పాటలు, మాటలు, చిత్రీకరణలోని కావ్య శిల్పం అన్నీ పసందుగా వున్నాయి. మేధావులు మెచ్చుకుంటారీ చిత్రాన్ని. ఒళ్ళొచ్చిన పిల్లగా శ్రీదేవి 'అసల్ది' లేకపోయినా ఒక్కసారి మీదకు లాక్కుందామన్నంత సెక్సీగా కనిపించింది. ఆ పిల్లతో యాతనలు పడ్డ పురుష పుంగవుడుగా మురళీమోహన్ మంచినటుడిగా మరోసారి నిరూపించుకున్నాడు. ఒక ముఖ్య పాత్రలో సత్యనారాయణ, ఒక హాస్య పాత్రలో కె.వి చలం, మరో ముఖ్య పాత్రధారిణిగా నిర్మల, హీరోకి మనశ్శాంతి సమకూర్చిన ఒక డాన్సర్ పాత్రలో, ఓకొత్త పిల్లా కధకు వాస్తవికతను సమకూర్చి పెట్టారు.

సిసింద్రీలు

ం పరిశ్రమ యిప్పుడు ఒక పెద్ద ారి. ఎవరిముఖాలు చూసినా బొగులు ; మంటున్నాయి. 35 డైరెక్ట్ టేక్ ఫస్టు కాపీ తయారైకూడా బయట ర్గం లేక మూలబడి మూలుగు ్నాయి. సుమారు 70 డబ్బింగ్ చిత్రాల గతి సరేసరి! విజయవాడ డిస్ట్రిబ్యూటర్ల నుంచి మద్రాసులోని నిర్మాతలకు నయా పైసా వచ్చి నాలుగునెలలు అయింది. డిస్ట్రిబ్యూటర్లు పూర్వంలాగ నిర్మాతలకు ఎడ్వాన్స్ చెయ్యడం మానేసి చాలా కాల మయింది. చాలామంది నిర్మాతలు సొంత డబ్బు తెచ్చీ, అప్పులు తెచ్చీ చిత్రాలు పూర్తిచేశారు. ఏరెండో మూడో తప్ప విడుదలైన చిత్రాలన్నీ బాక్సాఫీసు దగ్గర గల్లంతయిపోయాయి. చాలామంది నిర్మాతలు నెత్తిని చేతులుపెట్టుకుని వెళ్ళిపోయారు. ఉన్నవాళ్ళు అప్పులు తీర్చలేకా కట్టలేకా చచ్చిపోతున్నారు. ఆమధ్య 'ఏరియాల బిజినెస్' వాళ్ళొచ్చి తుప్పల్లో చుట్టి పారేసిన ప్రతి సినిమాకీ ముందుగా డబ్బిచ్చి సగం నాశనంచేశారు పరిశ్రమను. వాళ్ళూ దాదాపు నాశనం అయిపోయారు. ఇప్పుడెవడూ ఏదీ కొనుక్కుందుకు ముందుకురావడంలేదు. కొనుక్కున్న చిత్రాలు చావుదెబ్బతీశాయి. ఏరియాల బిజినెస్ వాళ్ళు రాగానే డిస్ట్రిబ్యూటర్ల వ్యాపారం దెబ్బతింది. నాలుగు రీళ్ళు కాకుండానే నలుగురికి అమ్మేసుకునే నిర్మాతలకు మేమెందుకు ఎడ్వాన్స్ చెయ్యాలన్నది డిస్ట్రిబ్యూటర్ల కేర్పడ్డబాధ. పైగా అనేకానేక చిత్రాలు డిస్ట్రిబ్యూటర్లను కూడా గట్టిదెబ్బే తీశాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ల దృష్టి సినిమా రంగంనుంచి హోటలు బిజినెస్‌ల మీదా వేరే యిండస్ట్రీలమీదా పడింది. నిర్మాత చిత్రం పూర్తిచేసి "ప్రింట్లువేసి రిలీజ్ చేసుకోమని" పాదాలదగ్గర పెట్టినా అందుకుకూడా సిద్ధపడ్డంలేదిప్పుడు డిస్ట్రిబ్యూటర్లు, ప్రింట్లకాస్టయినా వస్తుందో లేదో అని భయం! కాగా ఆర్థికంగా నిర్మాత స్థంభించిపోయాడు. నిర్మాతకే లేనప్పుడు ఆర్టిస్టులకేమిస్తాడు గనుక? చిన్న వాళ్ళ సంగతి చెప్పనక్కర్లేదు. రోజుకి ఒక పూట తిండికూడా లేని వాళ్ళెందరో వున్నారు!

* * *

సారధీ స్టూడియోలో కాల్‌షీటు రేటు సగానికి సగం తగ్గించేశారు నిర్వాహకులు. ఇందువల్ల అక్కడ షూట్ చేసుకునే నిర్మాతకు చిత్రానికి లక్ష కలిసొస్తుంది. సబ్సిడీ లక్ష ప్రస్తుతానికి ఎలాగూవుంది. రేపు ప్రభుత్వం మారితే ఏం జరుగుతుందో చెప్పలేం. అయితే అవుట్‌డోర్స్‌కు పూర్తిగా అలవాటు పడిపోయిన అనేకమంది నిర్మాతలకు స్టూడియో ఊరికే యిస్తే మాత్రం ఏమంత అవసరం గనుక! ఊరికే వస్తానంది ఆమధ్య ఓచిన్న తార కాగడాశర్మకు. ఊరికే వస్తే సరిపోయిందా — హోటలుకీ మందుకీ రెండొందలెవడు తెస్తాడు గనుక అన్నాడు శర్మ!!

* * *

ఆర్టిస్టు, కె. కె. శర్మా, జర్నలిస్టు కె. కె. శర్మా (కాగడా శర్మ) ఒకే వీధిలో వుంటున్నారు మద్రాసులో. నిర్మాతో ప్రొడక్షన్ మేనేజరో డ్రైవర్ని పిల్చి అర్జంటుగా శివాజీస్ట్రీట్ పోయి శర్మగార్ని పట్రా అంటే డ్రైవర్లు సరాసరి చక్కావచ్చి కాగడా శర్మని నిద్రలేపేస్తున్నారు పొద్దున్నే! నేనుకాదు మొర్రో ఆ శర్మయిల్లు అక్కడ అని గోలపెట్టేస్తున్నాడు కాగడాశర్మ. ఓ రోజు పొద్దున్నే ఓకారొచ్చింది మిమ్మల్ని విజయకృష్ణా మూవీస్ వారు అర్జంటుగా తీసుకు రమ్మన్నారని. "కృష్ణగారితో చెప్పు—పదిగంటలతర్వాత ఫోన్‌చేస్తానని" అని చెప్పి పంపించేశాడు కాగడా శర్మ. రమ్మనగానే రానందుకు దర్శకురాలు విజయనిర్మల ఆశ్చర్యపోయి వుంటుంది. చిన్నఆర్టిస్టు-యింత పొగరా యితడికి అనుకుని కూడావుండచ్చు. కాని అంతలోనే ఆలోచించింది పాదరసంలాటి ఆమెబుర్ర. డ్రైవర్ని పిల్చి ఏ శర్మగారింటికెళ్ళావని మళ్ళీ అడిగింది. "పదమూడో నెంబరు శర్మగారింటికి, తలుపుమీద కె. కె. శర్మ అని బోర్డుకూడా వుంది" అన్నాడతను. పగలబడి నవ్వింది నిర్మల "ఆయన మనకెందుకురా బాబూ!" అంటూ. తర్వాత వెంటనే మళ్ళీ శివాజీస్ట్రీట్‌కు తిరిగొచ్చి ఆ బండి ఆశర్మను పట్టుకెళ్ళింది డబ్బింగ్ కోసం! ఏశర్మ వీధి మారాలన్నది పెద్ద ప్రశ్న అయి కూర్చుందిప్పుడు!!

* * *

మద్రాసులో యిద్దరు రెడ్డి కవీంద్రులు వున్నారు. ఇద్దరూ సినిమాలకి పాటలు రాస్తారు. ఇద్దరూ మాటలు రాస్తారు. పేర్లు పెట్టి రాయడం బాగుండదు గనుక యిక్కడ మనం ఒకర్ని పెద్దరెడ్డిగారనీ మరొకర్ని చిన్నరెడ్డిగారనీ అనుకుందాం. ఇద్దరూ ఒకే హోటల్లో పక్క పక్క గదుల్లో వుండి వారి వారి సినిమాలకి 'పాటలు' రాసేసుకుంటున్నారు. సాయంత్రం ఆరుదాటింది. చిన్నరెడ్డిగారితో బాతాఖానీ వేస్తున్నాడు కాగడాశర్మ. పళ్ళబుట్ట ఒకటి పట్టుకుని చక్కా వచ్చాడు ఓ పనిమనిషి. రెడ్డిగారు మీరేనా అన్నాడు చిన్నరెడ్డిగార్ని. "ఇవి అమ్మగారు పంపించారు మీకోసం" అన్నాడు బుట్ట గదిలోపెట్టి. ఆ అమ్మగారు 'చిన్నసైజు ప్లేబేక్' ఆర్టిస్టు. చిత్రమేమిటంటే ఆ 'అమ్మగారు' యీ రెడ్లు యిద్దరికీ చనువైనదే. థ్యాంక్స్ చెప్పమన్నారు చిన్నరెడ్డిగారు. పోతూ పోతూ "అమ్మగారు పదకొండు గంటలకు వస్తానన్నారు" అన్నాడతను. అతడు వెళ్ళిపోయాక "ఎందుకొస్తుందబ్బా — ఆ టైమ్‌లో" అనుకున్నాడు చిన్నరెడ్డిగారు. "ఆటైమ్‌లో వచ్చే ఆడదాన్ని అన్యాయం చెయ్యకూడద"న్నాడు శర్మ నవ్వుతూ! ఖర్మ ఏమిటంటే సరిగ్గా పదకొండు గంటలకు మల్లెపువ్వుల గుబాళింపుతో టకటకా చక్కా వచ్చేసింది ఆపిల్ల. అదేసమయానికి హోటలంతా కరంటుపోయింది. "రెడ్డిగారూ" అని పిల్చింది గుమ్మం బయట నిలబడి. "లోపలకు రండి" అన్నారు రెడ్డిగారు. కాగడాశర్మ వరండాలోకి వచ్చేశాడు. చీకట్లో ఆమె గుర్తుపట్టలేదు. తను లోపలకు పోయింది. చిత్రమేమిటంటే రెడ్లు యిద్దరి గొంతూ కూడా ఒకలాగే వుంటుంది! అందుకే "రండి లోపలకు" అనగానే లోపలకు పోయింది ఏ సంకోచమూ లేకుండా. మరో చిత్రమేమిటంటే యిద్దరు రెడ్లూ ఒకే హోటల్లో పక్కపక్క గదుల్లో వుంటున్నారని ఆమెకు తెలియదు. మాటామంతీ లేకుండా మతి పోయినట్టు వాటేసుకున్నాడు చిన్నరెడ్డి ఆమెనుచీకట్లో. జరగవలసింది జరిగిపోయింది. ఇంకా లైట్లురాలేదు. "మందు పంపించాము. తాగలేదా?" అందామె తొలిసారిగా నోరు విప్పి. 'తెలియదే' అన్నాడు చిన్నరెడ్డి. ఇప్పటికి కొంత అనుమానం వచ్చింది 'తెలియదే' అన్న గొంతువిని ఆమెకు. సడన్‌గా లైట్లు వెలిగాయి. స్థంభించిపోయింది ఆపిల్ల. తను పళ్ళ బుట్ట పంపించిందీ అందులో మందు బాటిలు పెట్టిందీ యీరెడ్డిగారికి కాదు. పెద్ద రెడ్డి గారికి! ఆ సంగతి చెప్పుకోలేదు! "నేను

(తరువాయి 14వ పేజీలో)



క్రిందనుంచి పైకి అన్నది ఏ చిత్రంలో నాగేశ్వర్రావు మొదట ప్రారంభించాడో గుర్తులేదుగాని అప్పట్నుంచీ కాగడాశర్మకి కూడా అందులోనే లజ్జ కనిపించిందెక్కువగా. 'పైనుంచి క్రిందికి' అన్నది సహజంగా అందరూ ప్రారంభించేదే. 'క్రిందినుంచి పైకి' అన్నది ప్రయత్నించి "చవి"చూడగలరు మా పాఠకులు! జగపతీవారి 'బంగారు బొమ్మలు'లో ఒక మహా "రుచో" చితఘట్టం!

ఈమధ్య కాగడాకు నెల్లూరు నుంచి వళ్ళి అనే ఓఅమ్మాయి ఓ ఉత్తరం (ప్రశ్న) రాసింది.

"నాస్నేహితురాలు ఒకామె వుంది. ఆమెకు కృష్ణ అంటే మహాపిచ్చి. ఆయన్ని ఒక్కసారయినా కలవాలని కోరిక. తీర్చగలరా?" అని!

కాగడాశర్మ తన కలవాటైన బాణీలో జవాబిచ్చాడు "ఏం! నేను మగవాణ్ణి కానా...."అంటూ!

కుమారి వళ్ళికీ ఆమె స్నేహితురాలికీ (సత్య) ఆ జవాబులు చాలా "బాధ" కలిగించాయట. "కుమిలి" పోయారట. "ఉన్నతకుటుంబాలవా"రట. "కాగడామీదా కాగడాశర్మమీదా వున్నగౌరవం కారణంగానూ ఎందుకో ఏర్పడ్డ ఆత్మీయత కారణంగానూ అలారాశారట!" కాగడాచదువుతుంటే కాగడాశర్మ ఎదురుగా వున్నంత ఆనందం కలుగుతూ వుంటుందట.

ఈ అమ్మాయిలకు, ముఖ్యంగా పెద్ద లేఖ వ్రాసిన కుమారి సత్యకు కాగడా థాంక్స్ చెబుతోంది. కొంటెతనం చిలిపితనం చిన్నచిన్న అల్లర్లూ నవ్వులూ లేకపోతే బ్రతుకులన్నవాటికి అర్థమే వుండదు. ఈ పిల్లలకు కాగడామీద ఎంత అభిమానమూ ఎంత ప్రేమా వున్నాయో యిలాటి అతి చక్కని పాఠకులమీద కూడా కాగడాకు అదే అభిమానమూ అదే ప్రేమా వుంటుంది. వారు 'కుమిలి' పోనక్కర్లేదు! నిజంగా బాధకలిగితే కాగడా శర్మ క్షంతవ్యుడు.

ఎప్పటి అభిమానంతో కాగడాను చదువుతూ వుండమనీ, చిలిపిప్రశ్నలకు కొంటె జవాబులు స్వీకరిస్తూ కలకలా నవ్వుతూ బ్రతుకుల్ని సరదాలమయంగా తీర్చి దిద్దుకోమనీ కాగడాశర్మ కోరిక!

సమీక్ష

జగపతివారి 'బంగారు బొమ్మలు'

జగపతివారి "బంగారు బొమ్మలు" లో మంచిపాట లున్నాయి కొన్ని. మంజులమీదా అక్కినేనిమీదా మంచి మంచి డాన్సులూ స్టెప్సూ పుష్కలంగానే వున్నాయి. గ్లామర్ తారగా మంజులా గ్లామర్‌హీరోగా అక్కినేనీ మరోసారి ముచ్చటగా కనిపిస్తారీ చిత్రంలో.

హీరో హీరోయిన్ను పట్టుకుని తెగ తరుముతాడీ చిత్రంలో రాధ రాధా అంటూ. కాని ఆ రాధకు యిత గా డెవరో తెలియదు. పిచ్చివాడను కుంటుంది మొదట. తర్వాత ఆమెను ఒప్పించి తనవూరు తీసుకుపోయి తన పూర్వజన్మ కథను వివరిస్తాడు. ఆ పూర్వజన్మ కథలో యీ రాధ అతడి ప్రియురాలు. కథ పూర్తయిన తర్వాత రాధ తన పూర్వజన్మ గాథను తనుకూడా గుర్తుకుతెచ్చుకుని హీరోని "గోపీ" అంటూ కౌగలించుకుంటుంది' ఈ హీరో చెప్పిన పునర్జన్మ కథకు సాక్షి ఒక వృద్ధుడు. ఆయన సత్యనారాయణ. యీయిద్దరి గత జన్మకూ చెందిన చావుల్ని గురించి ఆయనకు తెలుసు. అలాగే ఆ యిద్దరే యీ యిద్దరుగా పుట్టారన్నదికూడా "అనుమానం" లేకుండా ఒప్పుకుంటాడు! మనం కూడా ఒప్పుకున్నట్టుగానే సినిమాచూసి చక్కారాక తప్పదు!

హీరో చెప్పిన "పూర్వజన్మ కథ"లోవిలన్‌గాశ్రీ జగ్గయ్యచక్కగా నిర్వహించారు తనపాత్రను. అంజలీదేవి హీరోకు "పూర్వజన్మ"లో తల్లి. (సత్యనారాయణకు భార్య) "తల్లి"గా తనకున్న పేరు ప్రఖ్యాతుల్ని మరోసారి నిరూపించుకుంది. మొదట జమీందారుగానూ, తర్వాత నడిచిన దురంతాల కథలో పశ్చాత్తప్తుడుగానూ సత్యనారాయణ మరోసారి తన ప్రజ్ఞను నిరూపించుకున్నారు. ఆ జమీందారీ గ్రామంలో సామాన్య సంసారానికి చెందిన పడుచు పిల్లగా మంజుల పరికిణీ పైకి లాగి సవాళ్ళు చేసినప్పుడల్లా ప్రేక్షకుల "కళాకండూతి"ని బాగా తీరుస్తుంది. అక్కినేనిమీద రెండు స్నాన ఘట్టాలు వున్నాయి. సూర్యకాంతం ఛాయాదేవీ ఒకసారి చేయిస్తారు. మంజుల మరోసారి చేయిస్తుంది. అక్కినేని చేసిన "బుల్ ఫైట్" చక్కని ఎట్రాక్షన్. చక్కనిపొలాలూ సస్యశ్యామలమైన ప్రాంతాలూ పచ్చపచ్చటి పూలతోటల్లో కడుకమ్మని పాటలూ సెక్సూ అన్నీ నయనానందకరాలు. విశ్రాంతికిముందు కథ "చిక్క"గా నడుస్తుంది ముందేమి జరుగుతుందో అన్న ఉత్సుకతను సృష్టిస్తూ. విశ్రాంతి తర్వాత కథ పీత నడక నడవడం, ఉన్న ఒకే ఒక్క గ్లామరు హీరోయినుకూ క్షయవ్యాధి రావడం, చచ్చిపోవడం (చంపెయ్యడం) ప్రేక్షకులెంతవరకూ భరించగలరన్నది పెద్దప్రశ్న!

దర్శకులుగా శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ ఉపజ్ఞకు మరో నిరూపణ యీ చిత్రం. కాని కథా కథనంలో ఎక్కడో 'బోరు' కనిపిస్తుంది. సూర్యకాంతం ఛాయాదేవి రావు గోపాలరావు రాజబాబులమీద 'హాస్యం' పండలేదు!!



వెడల్పులకుతగ్గ పొడుగూ పొడుక్కితగ్గ ఎగుభుజాలూ అందుకుతగ్గ సుందరమైన చెక్కిళ్ళూ ఆచెక్కిళ్ళలో ఉప్పొంగి పొంగే వరద గోదావరిలాటి నవ్వూ ఆడపిల్ల అసలు సోయగాలకీ సౌష్టవాలకీ మరింత వన్నె తెస్తాయి. ఈ పోజులో కుమారి జయసుధ మరింతగా పొంగిపోతోంది 'సెక్సుముద్ద'గా. ముందుకొచ్చినవాడు క్రింద పారేసే ఆలోచన రాకుండానే "కంగారు" పడి పోతాడనుకోవడంలో ఆశ్చర్యంలేదు యీ సుందరిచ్చిన పోజచూస్తే! అన్నపూర్ణావారి "ప్రేమలేఖలు"లో సుందరదృశ్యం!

మద్రాస్ బై నైట్

(3వ పేజీ తరువాయి)

సమయంలో, అంటే దాదాపు పది గంటల వరకూ. ఏ టాక్సీపోయినా దాదాపు ఏదో ఒక పెద్ద హొటలుకే పోతూ వుంటుంది. పది గంటల తర్వాత ఏటాక్సీ ఎక్కినా దాదాపు ప్రతి టాక్సీలోనూ మల్లెపువ్వులో చామంతి రేకులో గులాబీ రేకలో కనిపిస్తాయి! యీ ట్రాఫిక్ ఎమర్జన్సీ వచ్చాకా పోలీసునిఘా పెరిగాకా మూడు వంతులు తగ్గింది. ఇప్పుడిప్పుడు కొత్త మళ్ళీ మొదలైంది. తెల్లవారు ఝామున "టాక్సీల" క్యూ సెంట్రల్‌స్టేషన్ దగ్గర (రైళ్ళు వచ్చే సమయం) ఎంత వుంటుందో ప్రతి పెద్దహొటలు దగ్గరా అంతంత "క్యూ"లూ వుంటాయి. నాలుగు మంచి ఆరు గంటలదాకా ప్రతి టాక్సీకీ పని వుంటుంది. రేగిన తలలు దువ్వుకుని, రాలిపోగా మిగిలిన పూలమాలలు మళ్ళీ కొప్పుల్లో తురుముకుని, ఏమీ ఎరగనట్లూ ఎరిగిన వాళ్ళు సడన్‌గా తారసపడితే తను చూడ నట్టూ తుర్రున దూరి పారిపోతూ వుంటారు. చాలామంది ఆడపిల్లలకు స్వతహాగా అలవాటులేని "మందు" హొటల్స్‌లో అలవాటు కాక తప్పదు. ఆ అలవాటును అక్కడికే పరిమితం చేసుకోలేరు కొందరు. పొద్దున్న కొంపకి చేరాక బ్లాకులోనో వైట్‌లోనో మరో బుడ్డి తెప్పించుకుని సుష్టుగా దట్టించి శుబ్భరంగా భోంచేసి పడుకుంటారు మళ్ళీ "ట్రాఫిక్" టైముకి రెడీ కావడానికి.

రాత్రంతా ఎంత కమ్మగా సుఖంగా సాగిపోతుందో ఆరోగ్యంకూడా అంత పటిష్టంగానే నిలబెట్టుకోగలరు చాలా మంది. కాస్మాపాలిటన్ సిటీ గనుక పెద్ద పెద్ద డాక్టర్లు అతి చిన్నచిన్న విషయాలుగా సరిజేసేస్తూ వుంటారు ఎంతెంత పెద్ద పెద్ద అనారోగ్యాలు మీదపడ్డా. సున్నకి సున్న హళ్ళికి హళ్ళిగా కొందరాడ పిల్లలు రాత్రికి రెండొందలు సంపాదించుకున్నా, నేర్చుకున్న యితర హేబిట్స్ కారణంగా పావలా మిగుల్చుకోలేరు. కాబూలు కొంపలకు పరుగు పెడుతూనే వుంటారు. నెలకి వెయ్యి రూపాయలు సంపాదించుకునే వుద్యోగస్తుడికి కూడా ఆర్థికమైన అత్యవసరాలు తటస్థ పడ్డప్పుడు యీ కాబూలీలు అంతగా సహకరించక పోయినా, పై బాపతు ఆడపిల్లలకు మాత్రం ఎంతడిగినా యిచ్చేస్తారు — ఖచ్చితంగా తీర్చగలరన్న గ్యారంటీ ఒకటే దిచింది గనుక. వడ్డీలకు చక్రవడ్డీలు కట్టి ఋణగ్రస్తుల్ని తెగ పీడించే యీ 'వ్యాపారస్తు'ల్లో కొంతమంది, ఎప్పుడో ఏ ఆడపిల్ల చూపులోనో పడిపోయి మొత్తం వ్యాపారం పోగొట్టుకుని "దేశం" చక్కా పోతూ వుండడంకూడా కద్దునెత్తిని గుడ్డవేసుకుని!

సిసింద్రీలు

(13 వ పేజీ తరువాయి)

వచ్చినప్పుడు యీగదిలోంచి బయటకు పోయింది ఎవరు?" అంది మరింత కంగారుగా. "కాగడా శర్మగారు! ఇక్కడే వున్నారు బయట" అన్నాడు చిన్నరెడ్డి. మరీ వెలవెలబోయిందా ముఖం, లోపలకు వెళ్ళి "మరేం భయంలేదు. మందు బాటిలు పైకి తియ్యి" అన్నాడు శర్మ. తెల్లవార్లూ సరిపోయింది ముగ్గురికీ మందు! ఈరోజు వస్తానని నిన్న ఏ పెద్దరెడ్డిగారికి ప్రామిస్ చేసిందో ఆపెద్దరెడ్డిగారు నిద్రపట్టకజాగరం చేశారు తెల్లవార్లూ!!

కాగడా

అనేకమంది పాఠకులు "ఇంత కాలంగా మాకు మీరు ఏది అలవాటు చేశారో అదే కావాలి గాని యీ కాపిని పేజీల్లోనూ మళ్ళీ రాజకీయాలూ అవీ రుద్దకండి" అని రాస్తున్నారు. "ముక్కాలి పీటమీద ముచ్చటైన సిల్కు లంగాల ఝాడింపులూ తమాషా తమాషా జవాబుల సరదాలూ యిలాంటివి మాత్రమే వుంచండి" అంటున్నారు మరీ కొందరు. కాగా కొంత కాలం పాటు 'రాజకీయం' అన్నదాన్ని ముట్టుకోకూడదనుకున్నాడిప్పుడు కాగడాశర్మ. పాఠకులకు అంతగా 'ఇంట్రెస్టు' అయిన మేటరుంటే (రాజకీయం) అప్పుడెలాగూ తప్పదు. ఇకముందు మరింత కవ్వింపుకూ నవ్వింపుకూ కారణమైన రాతలూ తాజాతాజా సంచలన వార్తలూ మాత్రమే ఎక్కువగా వుంటాయి. —కాగడాశర్మ

ఎడిటర్సు మెయిల్

(6 పేజీ తరువాయి)

దేనూకు పోయి హాఫ్ బాటిలో ఫుల్ బాటిలో ఒకటి పట్టుకొచ్చి పద్మకో ప్రభావతికో ఫోన్ చేసేయ్!

వి. కె. హరినాథ్—నిర్మల్

ఆడపిల్ల సిగ్గుపడుతున్నప్పుడు ముఖం చేతులతో కప్పుకుంటుంది. ఎందుకని?

ఒక్క గంతేసి ముందుకొచ్చి మీదపడి విప్పి తీసెయ్యకపోతాడా అని! కొంత మంది ఆశలు ఫలించవు పాపం అప్పుడప్పుడు మగవాడి మరీ "మంచి" తనం ధర్మమా అని!

రగిలు కట్టే ఆడవాళ్ళమీద మీ అభిప్రాయం?

ఉద్రేకాన్ని అదుపులో వుంచుకోవలసిన అరసెకను శ్రమకు కూడా గురి చెయ్యరు. చాలా మంచివాళ్లు!

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైద్రాబాద్

అరవై పైసల పత్రికలన్నీ జయసుధలా కలరు పెంచేసుకుంటుంటే మీరేమో ఎప్పుడూ ఒకలాగే ఎదుగూ బొదుగూ లేకుండా జయప్రదలా వుండిపోతున్నారు! కారణం?

కలరు కాదు కావలసింది, కమ్మని కథ. అదుంటే ఎక్కడైనా కొట్టొచ్చు హిట్. సిరిసిరి మువ్వకూ కలరులేని కాగడాకూ ఒకేసైజు డిమాండుందికదా ప్రజల్లో!

ఎ. వీరబ్రహ్మచారి—పెద్దదేవులపల్లి

నన్ను మరచిపోయిం దనుకున్న నా ప్రేయసి హఠాత్తుగా ఓ ఉత్తరం రాసింది నన్ను మరచిపోలేదని. ఏం చెయ్యమంటారు?

ఏం చెయ్యడానికీ దగ్గర లేదుకదా? పెద్ద బకెట్ వేన్నీళ్ళు బాత్‌రూములో పెట్టుకుని తలుపు వేసేసి ఉత్తరం చదువుకుంటూ ఆరూపాన్ని ఊహించుకుంటూ వేన్నీళ్లు పోసేసుకుని కాలక్షేపం చేసెయ్యండి ప్రస్తుతానికి!

ఎమర్జన్సీ తొలగింపబడింది కదా? సెన్సారు విధానంలో మార్పు ఏమైనా వస్తుందా? ఆపీ యిపీ రేప్ సీన్లూ హాయిగా చూసే అవకాశం వుంటుందంటారా?

ఇప్పుడు పదవుల్లోకి వచ్చిన వాళ్ళు మరీ హిపోక్రేట్స్ కారు. ఖోస్లా కమిటీ చెప్పిన పంథా అవలంబిస్తారని నా నమ్మకం. కథను బట్టి కళాత్మకమైనవన్నీ ముద్దులతో సహాముచ్చటగా చూడవచ్చు!

ప్రధాని మొరార్జీకి మీరిచ్చే సందేశం?



యౌవనం ఒకచోట కూర్చోనివ్వదు,మనస్సు ఎటోఎటో లాక్కుపోతూనే వుంటుంది ఏది కావాలో అది దొరికేంతవరకూ ఒంపు సొంపులు విపరీతంగా బాధ పెట్టేస్తూ వుంటాయి. కుమారి మంజుల కంద దుంపకు పిలకలొచ్చినట్టూ బెండకాయకు జిగురు వచ్చినట్టూ కాకుండా సుందరంగా పెంచుకుంది విగ్రహాన్ని. జగపతివారి "బంగారు బొమ్మలు"లో చూడవచ్చు యింత ఏకాంతంగా ఎవరికోసం వచ్చిందన్న సంగతి!

ఆడవాళ్ళని తిట్టవద్దనీ తిట్టినతర్వాత మగవాడిగా మొండిగా బ్రతకమనీ!

సెన్సారు బోర్డు మెంబరుగా మీ మంజులను నియమిస్తే ఎలా వుంటుంది?

ఏమీ వుండదు! శుభ్రంగా కట్ చేసి పంపించేస్తారు అక్కడున్న మొగాళ్ళు! ప్రేక్షకుల్ని మించిన కండూతి వాళ్ళలోనే వుంది వాస్తవానికి!

యం. జి. ఆర్. తమిళ నాడుకు ముఖ్యమంత్రి అయే అవకాశం వుందంటారా?

ఆడవాళ్ళకు అతడంటే పెద్ద మోజు. అందక పోయినా పొందకపోయినా వూహించుకుంటూ పారేస్తారు ఓట్లు! కావచ్చు. అవకాశాలున్నాయి!!

ఎల్. చంద్రమౌళి—విశాఖ

కృష్ణకుమారి ఒకప్పుడు మీకు అందమైన కళ్ళజోడు యిచ్చింది. మరి మీ మంజుల ఏమిచ్చింది?

బరువైన సొగసైన కాళ్ళజోడు!

ఇందిరాగాంధీని కోల్పోవడం నిజంగా మన దురదృష్టం. కాదంటారా?

ఒక్కొక్క తల్లికి ఒక్కొక్క కొడుకు పుడితే అంతే మరి!

మీ కున్న అతి ముఖ్యమైన హేబిట్ ఏమిటి?

మనస్సులో వున్నది కడుపులో దాచుకోలేక పైకి కక్కెయ్యడం, కొంతమంది కలతలకు అనవసరంగా కారణం కావడం!

ఒక అందమైన అమ్మాయి మీతో కలం స్నేహం చేస్తానంటోంది. ఏమంటారు?

గునపం లాటి కలం నేనొకటి ప్రెజంట్ చేస్తానని చెప్పండి! కలం స్నేహం దూరాన్ని దానంతట అదే దగ్గరకు లాక్కుంటుంది! ఆమధ్య ఓ భీమవరం అమ్మాయి చేసింది! తర్వాత ఎందుకో సడన్‌గా మానేసింది తనకో నాకో అదృష్టం అంతగా కలిసిరాక!

నాసికా రంధ్రాలు ఎంత పెద్దవిగా వుంటే ఆడది రసికతలో అంతటి గొప్ప జాణ అవుతుందన్నారు మీరు ఒకసారి! దానికీ దీనికీ సంబంధం?

ఎందుకు చెప్పారో ఎప్పుడు చెప్పారో గాని పెద్దలు చెప్పారు. రస తన్మయతలో పడ్డప్పుడు ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు చెందిన ఆ గాలి సరివీ తోపులో హోరును తలపుకు తెస్తుందన్నది మాత్రం నిజం!

ఏమైనా కె. ఆర్. విజయ దేవిక వంటి బరువులు మూగే చక్కటి చిక్కటి తారలు రావడం లేదిప్పుడు. ఏమంటారు?

సహజంగా ఓపిక చచ్చిపోయిం దిప్పుడు మగవాడిలో. ఎంత నాసిగా వుంటే అంత గెలవగల ననుకుంటున్నాడే తప్ప రెండుకాళ్ళూ మీద పారేసు కుందుకు భయపడుతున్నాడు బరువులున్న చోట!

పిట్టాబాబూరావు—హల్లీ

ఇందిరా యీజ్ యిండియా, యిండియా యీజ్ ఇందిర అని తెగ పాట పాడేవాడు బారువా ఏమైందిప్పుడు?

పాట మానేసి సిద్ధార్థ శంకర్‌రాయ్‌ని రజనీపటేల్ని వెనక వేసుకుని ఎదురు తిరిగాడు "నీ ముఖం—యిక నువ్వు తప్పుకో" మన్నట్టు! కొంతమంది ప్లేటు ఫిరాయింపులు చూస్తే కాల్చి పారెయ్యాలనిపిస్తోంది!

కాగడా శర్మ అంటే తెగ పడి ఛస్తావ్, ఏమంత గొప్ప పోటుగాడా అని యీన డించిందో అమ్మాయి. పంపించ మంటారా?

సరాసరి చక్కావచ్చి సొంత బాధ్యత మీద ఎగ్మూర్ ఉడిపీ హోమ్‌లో దిగమనండి. తగినంత ప్రైవసీ, కావలసినన్ని నీళ్ళూ పుష్కలంగా దొరికే దక్కడే! తక్కిన హోటల్స్ పేరుకి ఫైవ్‌స్టార్స్‌గాని రూముల్లోకి పోతే ఉడ్డ "కడుగు" కంపు!!

శర్మాజీ! మీరు గుంటూర్లో బీరు మాత్రమే సేవించడానికి కారణం?

పక్కన నాపార్ట్నర్ డాక్టర్ గారున్నారు. ఆయనకు కొన్ని పడవు. కాస్సేపు "ఆహా ఎంత పెద్దమనిషి" అనుకునేలా సంతోష పెడదామనుకుని కొన్నిసందర్భాలు శాక్రిఫైస్ చేశాను!

పెద్ద పెద్ద బరువులు నిజానికి ఆడదానికి భారంగా వుండవా?

సరుకు పిండేవాడు రానంతవరకూ సలుపుగానూ భారంగానే వుంటాయి. తట్టుకోక తప్పదు తప్పంటే భయం వున్నంత వరకూ!

కె. ఎస్. రావు—రాజోలు

ముక్కాలి పీట మొనమీద కూర్చుని బలమైనకాళ్ళు అటుఒకటీ యిటుఒకటీ పారేసి బరువైన ఆడపిల్ల బలంగాఝూడిస్తుంటే.... అన్నారు! అప్పట్నుంచి మతి పోతోంది. వూహించుకుని వూహించుకుని చచ్చిపోతున్నాను. కావాలంటే అలాటి ఘట్టం దొరికే మార్గం?

అలాటి పిల్ల వున్న యింట్లోకి అద్దెకు చేరండి. ఆ పిల్ల సావిట్లో రేడియో దగ్గర చిన్న టీపాయ్ మీద కూర్చున్నప్పుడు పదే పదిసార్లు "అచే" చూడండి అత్తగారు చూడకుండా. మొదట సిగ్గుపడ్డా తర్వాత మిమ్మల్ని చూడనట్టు నటిస్తూనే తప్పకుండా ఝూడించేస్తుంది కనీసం రెండుమూడు సార్లయినా. అంతే! నాగిరెడ్డిగారింట్లో పెళ్ళి శుభలేఖంత ఇన్విటేషనది, తర్వాత మీకంటూ పేకిల్ చేసుకో గలిగిన దమ్ముంటే!

ఎడిటర్స్ మెయిల్

ఎవరూ వూహించలేదు శ్రీమతి ఇందిరా గాంధీ పతనాన్ని! మీరు ఊహించారా?

ఎప్పుడో వూహించాను. వందిమాగధులు తెగ పెరిగిపోయిన తర్వాత బాగుండి చచ్చిన వాళ్ళెవరు గనుక మనిషి చరిత్రలో! అందుకే ఎంత బాగా నటించినా ఎవర్నీ ఎక్కువగా కాకా పట్టను నేను—తొందరగా పతనాన్ని కోరను గనుక!

వదిరూపాయల గదిలోకి అద్దెకు చేరాడు ఓ నా స్నేహితుడు ఓ యింట్లోకి. ఆయింటి యజమానురాలు పెద్దావిడ. అంటే దాదాపు వుంటాయి యాభై యేళ్ళు. నా స్నేహితుడికి నిండా యిరవై లేవు. పదినెలలు అద్దిబాకీ వడిపోయాడు! పైగా ఇప్పుడుభోజనంకూడా అయింట్లోనేచేస్తున్నాడు! ఛార్మినార్ మానేసి ఫిల్టర్‌కింగ్స్‌లో పడ్డాడుకూడా! ఏమంటారు కారణం?

వయసుమళ్ళిన భర్తలేనిదాని కొంపలోకి అద్దెకుచేరిన తర్వాత అద్దెయిచ్చి బ్రతికే వాడుపెద్ద అనాధ అయిపోతాడు నాదృష్టిలో! అందునా కుర్రవాడన్నారు అదృష్టజాతకుడు! కుర్రవాడు కలియబడ్డప్పుడు పెద్దరికం పీచు మిఠాయిలా కరిగిపోతుంది!

ఇంగ్లీషు సినిమాల్లో తెగ పీక్కునే ముద్దుకీ తెలుగు సినిమాల్లో అటునుంచి అతగాడూ యిటునుంచి యీమెగారూ పరుగెత్తుకొచ్చి గభాల్న కౌగలించుకునే కౌగలింతకూ తేడా ఏమిటి?

మొదటిది వాస్తవానికి దగ్గరగా ఆర్టిస్టులకు హాయిగా వుంటుంది. రెండోది దర్శకుడి తలనొప్పికీ నిర్మాత రీచెక్‌లకు చెందిన డబ్బుఖర్చుకూ మాత్రమే కారణం! మనవాళ్ళు దొరికిన సందర్భాన్ని అనుభవించరు. కౌగలింతల్లో కూడా తెగతింటారు ఫిలిం! చాలామందికి యీ కౌగలింత కొత్తదైతే గదా సెన్సేషన్ పుట్టడానికి!

యం. బి. ఆర్. ఎస్. వి. సత్యనారాయణ-ఏలూరు

జ్యోతిచిత్రలో చెప్పింది జయప్రద తనకు బెండకాయలంటే మహాయిష్టమని! మీ మంజులకు ఏవంటే యిష్టం?

సహజంగా మాటకి ఎనభై మంది ఆడవాళ్ళకు యిష్టం బెండకాయలంటే! అందుకే మనకో సామెతుంది "బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా పనికిరాద"ని! లేతబెండకాయలో కావలసినంత జిగురుంటుంది. ముదురు బెండకాయ కరుక్కున తెగుతుందేతప్ప జిగురన్నది కత్తికి కాదుగదా తడిమిచూస్తే చేతికికూడా తగలదు! మా మంజులకుకూడా యిష్టమే బెండకాయలంటే!!

జె. కృష్ణారావు—గుంటూరు

ఇక మన తెలుగువాళ్ళు జన్మలో బాగుపడరు. ఎలక్షన్ రిజల్ట్సు చూశారుగా? ఏమంటారు ?

తెలుగు వాళ్ళకి తిండి బాగా వుంది. ఏదైనా—ఆకలేసినప్పుడే గదా ఎగిరి మీదపడేది! ఆకలున్న దేశంలోనే ప్రోగ్రెస్ అన్నది కినిపిస్తుంది. చరిత్ర తిరగెయ్యండి!

జనతాపార్టీ అఖండ విజయం మీద మీ సువిశాల సౌష్టవాంగి మంజుల వ్యాఖ్య?

ఎప్పుడో చెప్పింది సౌత్‌లో కంటె నార్తులోనే మగతనం బాగా కనిపిస్తోందని. ఆమె అంచనాయే నిజమైంది! తిండి వుండి మూడు పూటలా తిని పడుకునేవాడు వాడెందుకూ పనికి రాడంది జనతా విజయం విన్నాక!

జనతా విజయం మీద—శర్మగారూ! నిష్పక్షపాతంగా చెప్పండి—మీ అభి అభిప్రాయం ఏమిటి?

భయం వచ్చింది. ధైర్యం వచ్చింది. ముఖ్యంగా నార్తులో మనకి కాదు. మనమింకా కొంతవరకూ బానిసలమే! అయ్యగారో దొరగారో చెబితే కాసిస్తే ఓటేసి చక్కావస్తున్నాం వాళ్ళు చెప్పిన వాళ్ళకి!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

సీతగీత దాటితే సినిమాలో భర్త మతి మరుపుగా లేక బిజీగా వుండి పోయినంత మాత్రంచేత అతడు వచ్చేలోగా ఆగలేక ఆప్‌స్టెయిర్‌లో అద్దెకున్న కుర్రాడి కౌగిట్లోకి ఆ భార్య చేరిపోవడం ఎంతవరకూ సహజం? ఎంతవరకూ సమంజసం?

అదే మనతో (అంటే మన తెలుగు వాళ్ళతో) వచ్చిన చిబ్బంది. ఏది చేస్తామో అది చూపిస్తే ఒప్పుకోం! ఏది కోరుకుంటామో అది మరొకడికి లభిస్తే చంపి పారేస్తాం! భర్త మతి మరుపువాడు కాకపోవచ్చు, బిజీగా వుండకపోవచ్చు, పెళ్ళాన్ని సుఖపెట్ట గలిగినవాడే కావచ్చు—యిన్నివున్నా కన్న బిడ్డలకు ఉప్టర్‌నూన్ ఫాదర్స్‌ను చూపించే తల్లులెందరు లేరు యీ దేశంలో! నిజమాడితే నిష్ఠూరం!

సీతగీత దాటితే లో కవిత ఎలా వుంది మీకు?

మేడమీదున్న వాడే కాదు, ఆమేడ మీద నేనున్నా అంతే చేసేవాణ్ణి. ఆ విగ్రహమూ ఆ చూపూ వదులుకుని పోగలవాడెవడు గనుక!

జయప్రద పుట్టినరోజు జరుపుకుందట. అదే రోజున సిరిసిరిమువ్వ శతదినోత్సవం జరిగిందట. మీరు వెళ్ళారా?

సిరిసిరిమువ్వ శతదినోత్సవానికి వెళ్ళాను. నిర్మాతలు నాకో ప్రకటన యిచ్చారు. డబ్బు కరక్టుగా పేజేశారు. స్వయంగా కూడా పిల్చారు రమ్మని. దీప పుట్టినరోజు ఫంక్షన్‌కు వెళ్ళాను. అంతా ఏదో అంబాజీ పేట సంతలా జరిగిపోయింది ఎవడు వచ్చాడు ఎవడు పోయాడన్నది కూడా ఎవరూ (పిల్చినవాళ్ళు) పట్టించుకోకుండా! అప్పట్నుంచీ నిర్ణంచుకున్నాను, పోస్టులో ఓ కార్డు రాగానే ఎక్కడికీ పోకూడదని! ఇంట్లో వుండే ఆశీర్వదించాను ఆ అందాల సుందర తనూలావణ్యాల్ని!

ముత్యాల పల్లకి పెద్ద ఫెయిల్యూర్! మీ కామెంట్?

రోజారమణి ఎంత బరి తెగించినా ఆమె మీద సెక్సు పండడం కష్టమింక అన్న సందేశాన్ని యిచ్చింది ఆ చిత్రం' శ్రీ రెడ్డికి అభినందనలు!

సంజయ్ గాంధీ మీద సుబ్రహ్మణ్యస్వామి 51 స్కాండల్స్ నిరూపించబోతున్నారట! అందులో మన గుంటూరిది కూడా వుందా?

ఉండచ్చు! తొందరెందుకు?!

ఒకసారి ఎప్పుడో వ్రాశారట మీరు "ఎవరీ జయ ప్రకాష్" అని' నేను చదవలేదు. నాకు నిజంగా తెలియదు ఆయన్ను గురించి. అసలు ఎవరు యీ జయప్రకాష్?

బ్రిటిష్ వాళ్ళ కళ్ళు మూసిపారేసి దేశం నుంచి బయటపడి జపాన్ జర్మనీ ఆదిగా గల దేశాల సహకారంతో అజాద్ హింద్‌ఫౌజ్‌ని నిర్మించి బయట వుండి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన మహా వీరుడు సుభాష్ చంద్రబోస్; గాంధీ నెహ్రూ ఆదిగాగల మహానాయకులతో బాటు తనుకూడా జైలుకు పోయి బ్రిటిష్ వాళ్ళ కళ్ళు కప్పి జైలుగోడలు దాటి తప్పించుకుని పోయి ఆగస్టు 15 విప్లవ సమరాన్ని అండర్‌గ్రౌండ్‌లో వుండి నడిపించిన ప్రజాసేనాని శ్రీ జయప్రకాష్! సుభాష్ లేడిప్పుడు మనకు. మిగిలిన అలనాటి మహా వీరుడు జయప్రకాష్ ఒక్కడే! ప్రధాని పదవీ వద్దన్నాడు. ప్రెసిడెంటు పదవీ వద్దన్నాడు. ఆ తర్వాత భార్య పోయింది. చిన్న యిల్లు. ఒకేఒక్క సోదరుడు. ఇందిరాగాంధీ విసిరిన చిన్నరాయి తగిలింది ఆవృద్ధసింహానికి. గర్జనకు తట్టుకోలేక రాలిపోయింది యిప్పుడా ప్రధాని! సంగ్రహంగా యింతే!



"పెద్దన్నయ్యలో బొద్దున ఎదిగిన విగ్రహం తప్పితే సంగీత ముఖంలో యాక్షనూ కనిపించలేదు రియాక్షనూ కనిపించలేదు. అయితే ఆడపిల్లల్లో యీ లోపానికి కారణం వాళ్ళు మాత్రమే కారు. యాక్షనూ రియాక్షనూ నేర్పవలసిందీ రగిలించ వలసిందీ మగవాడు. కొత్త నటుడు రజనీకాంత్‌కు పాత వాళ్ళకు మించిన పట్లుకొన్ని తెలిసుండవచ్చు. కనుకనే చేతులడ్డం పారేసినా చక్కగానే లొంగిపోయిందతగాడికి యింకా కావలసిన దాన్ని కోరుకుంటున్నట్టుగా కళ్ళప్పగించి! చిలకమ్మ చెప్పింది"లో ఒక సుందర ఘట్టం!

కొత్త సంగతులు

ఇందిరాగాంధీమీద వెంకటేశ్వరస్వామి వారి ఆగ్రహం! దెబ్బకుదెబ్బ తీశారు! "తిరుపతియాత్ర" కథవెనుక జరిగిన కథ

బంగళాదేశ్‌లో జరిగిన అల్లకల్లోలాన్నీ ఆ తర్వాత ఏర్పడ్డ యుద్ధాన్నీ అడ్డంపెట్టుకుని బంగళాదేశ్ వార్ క్రైమ్‌లో కృష్ణ ఒక చిత్రం తీద్దామనుకున్నాడు. ఆ చిత్రానికి "తిరుపతి యాత్ర" అని టైటిల్ కూడా నిర్ణయించారు. ఆ చిత్రం విడుదల అయి వుంటే అఖండ విజయాన్ని సాధించకుని వుండేదికూడా!

బంగళాదేశ్ అల్లకల్లోలంలో చిక్కుకున్న ఒక హిందూ కుటుంబం, ఆదేశం నుంచి తప్పించుకుని బైటపడి యిండియాకు చేరుకోగలిగితే తిరుపతి వెంకటేశ్వర స్వామి హుండీలో అమూల్యమైన ఒక డైమండ్‌ను వేస్తామని మొక్కుకుంటుంది. ఇండియా బోర్డర్సుకు చేరుకునే లోపల ఎన్నెన్నో కష్టాలూ క్లైమాక్సులూ అనుభవిస్తారు ఆ కుటుంబ సభ్యులు. మొత్తంమీద ఇండియా బోర్డరుకు చేరుకుంటారు. అమ్మయ్య! అనిపిస్తుంది ప్రేక్షకుల ప్రాణానికి కూడా. అక్కడ విశ్రాంతి. ఆ తర్వాత భారత భూభాగం మీదకు చేరుకోవడం, తిరుపతిస్వామివారి హుండీలో ఆ డైమండ్ పడేంత వరకూ రకరకాల పెద్దలూ రకరకాలదొంగలూ ఆ డైమండ్‌ను కాజెయ్యడానికి ప్రయత్నించడం, చిట్ట చివరికా డైమండ్‌ను స్వామి వారే దక్కించుకోవడం, ఆ హిందూ కుటుంబం సంతోషంగా ఒక్క నమస్కారం చెయ్యడం "తిరుపతి యాత్ర"లోని కథా కథనం.

పద్మాలయా నిర్మాత శ్రీ హనుమంతరావు యీ కథకు చెందిన సగం చిత్ర నిర్మాణం బంగ్లాదేశ్‌లో జరగాలి గనుక అందుకు ఢిల్లీ వెళ్ళి ప్రభుత్వంతో సంప్రదింపులు సాగించారు. యీ సందర్భంలో పద్మాలయా వారికి సహకరించడానికి కేంద్రమంత్రి శ్రీరఘునాధరెడ్డి రాజ్యసభ సభ్యులు శ్రీ శ్రీనివాసరావూ కూడా ఎంతో శ్రమించారు. నిర్మాతా సదరు యిద్దరు పెద్దలూ అప్పటి సమాచార శాఖామంత్రిణి (మొన్నటి ఒరిస్సా ముఖ్య మంత్రి) శ్రీమతి నందినీ సత్పతిని కలుసుకుని సహకారం అడిగారు.

బంగ్లాదేశ్‌లో చిత్ర నిర్మాణానికి చెందిన సమస్య విదేశాంగశాఖది గనుక ఆ శాఖ మంత్రి గార్ని కలుసుకుని సంప్రదించమంది ఆవిడ. విదేశాంగ శాఖాధినేతల్ని కలుసుకుంటే వారు "యిది డిఫెన్సుకు చెందిన సమస్య గనుక" డిఫెన్సు శాఖాధినేతల్ని కలుసుకోమన్నారు. డిఫెన్సు శాఖాధినేతల్ని కలుసుకుంటే వారు "యిది అక్కడా యిక్కడా ఖర్చు పెట్టే ఆర్థిక పరిస్థితికి చెందిన సమస్య గనుక ఆర్థికశాఖాధినేతల్ని కలవ మన్నారు. ఆర్థిక శాఖాధినేతలు తుదకు మరోసారి డిఫెన్సు శాఖాధినేతల్ని కలుసుకోమన్నారు. డిఫెన్సుశాఖాధినేతలు "మరోసారి సమాచార శాఖాధినేతలనుకలుసుకో" మన్నారు. సమాచార శాఖాధినేత చివరికి మళ్ళీ "డిఫెన్సు శాఖాధినేత"ను కలుసుకోమన్నారు. ప్రాణం విసిగిపోయింది అటూ యిటూ తిరిగి తిరిగి ప్రయత్నించిన పెద్దలకు! మొత్తంమీద చివరికి అన్ని శాఖల అధినేతలూ "బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని సంప్రదించడం" అవసరం అన్నారు. ప్రయత్నిస్తున్న పెద్దలు కలకత్తాలోనూ ఢిల్లీ బంగ్లాదేశ్ కార్యాలయాలలోనూ కాళ్ళరిగేలా తిరిగితిరిగి చిట్ట చివరికి బంగ్లాదేశ్ ప్రభుత్వం చేత "మాకు అభ్యంతరం లేదు" అనిపించుకోగలిగారు. "బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆమోదం లభిస్తుంది, ఇంక మీదే (భారత ప్రభుత్వానిది) ఆలస్యం అని అర్థించారు నిర్మాతలు.

"అందరూ ఒప్పుకున్న తర్వాత నాదే మభ్యంతరం? రాగా పోగా మీరు తీసేకథ యేమిటో అది రెండు దేశాలకూ చెందినది గనుక ఆ కథను తనకివ్వమని అడిగింది సమాచార శాఖామంత్రిణి సత్పతి. కథను శ్రీమతి నందినీ సత్పతి పరిశీలించి పరిశోధించి ఆచిత్ర నిర్మాణానికి అనుమతిని నిరాకరించింది. శ్రీమతి ఇందిరాగాంధీని సంప్రదించకుండా యింతప్రయత్నాన్నీఆమె మాత్రం ఎలా కాదన గలదు గనుక!!

ఇంత ప్రయత్నాన్నీ నిరాకరించడానికి ఒక్కటే కారణం చెప్పింది శ్రీమతి సత్పతి!


"బంగ్లాదేశ్‌ను గాని బంగ్లాదేశ్‌లోని ప్రజల్నిగాని కుటుంబాల్ని గాని రిఫ్యూజీలను గాని కాపాడింది కేవలం భారత ప్రభుత్వం. భారత ప్రభుత్వాధినేత ప్రధాని శ్రీమతి గాంధీ. అంతే తప్ప తిరుపతి వెంకటేశ్వరస్వామి కాదు. ఇలా చిత్రం తియ్యడం జరిగినచరిత్రకు విరుద్ధం. అబద్ధం. కాగా వెంకటేశ్వరస్వామిని మినహాయించి మీరు సినిమా తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు"—ఇదీ సత్పతి యిచ్చిన జవాబు చివరికి!!

నిర్మాతలూ, వారితో సహకరించి ప్రయత్నించిన పెద్దలూ నోళ్ళు మూసుకున్నారు! బయటకు వచ్చి పగలబడి నవ్వుకున్నారు. అటూ యిటూ తిరగడానికి ఖర్చయిన కొన్నివేల డబ్బు గురించి కాస్త బాధపడ్డారు!

అనాడే అన్నారు పద్మాలయలో ఎవరో ఒకాయన (సరిగ్గా గుర్తులేదు) వెంకటేశ్వరస్వామి పరువు పోయిందని!

నిజానికి స్వామివారి పరువుపోయిందా? మొదట సత్పతి పదవీ తరువాత యీనాడు ప్రధానిగారి పదవీ మాత్రమే పోయాయిగాని!!

ఇదికూడా వెంకటేశ్వర మహాత్యమే కావచ్చుగామరి!! సినిమాకో మంచి కథ!!



యౌవనం స్ప్రింగ్ కాట్‌లాటిది. ఎంతగా అణిచి నొక్కితే అంతగానూ పైకి లేస్తుంది. జయసుధ గున్నమామిడిలా ఎదిగింది నిండుగా విరగ్గాచినట్లు! ఇంత ఆనందమూ యింత ఉల్లాసమూ యింతనవ్వూ ఎవరి "యాక్షన్"కు "రియాక్ష"నన్నది అన్నపూర్ణావారి "ప్రేమలేఖలు"లో తెలుస్తుంది ప్రేక్షకులకు! ఇంత చక్కటి నవ్వును అమాంతంగా ఆక్రమించుకోగల ఆ నాయకుడు ఎవరోగాని కడుధన్యుడు!

భరాటాలు

(9 వ పేజీ తరువాయి)

కారాలూగలనిర్మాతఒకరు వుండగాఆక్షన్‌లో పాడుకున్నవాడు ఆప్రింటును ఏం చేసుకోగలడుగనుక? వేస్టు ఫిలింగా అమ్మకుంటే యాభై రూపాయలో వంద రూపాయలో రావచ్చు. అంతే!

ఈ న్యూసెన్సు వ్యవహారాన్ని గురించి గత రెండేళ్ళుగా నిర్మాతలు భారత ప్రభుత్వానికీ సమాచారశాఖకూ వ్రాస్తూనే వున్నారు. కాని అప్పటి శుక్లాకుగాని మరొకరికిగాని "యిది ఏమిటని" ఒక్క నిమిషం ఆలోచించే తీరుబడిలేదుగా!

రెండేళ్ళక్రితం పంపించిన చిత్రం ప్రింటు యిప్పటికీ కష్టమ్సులోనే వుండిపోయింది! జవాబుచెప్పేనాధుడు లేడు! డెమరేజ్ కట్టి తెచ్చుకోవలసిన ఖర్మ నిర్మాతలకు లేదు!

ఇందిర ప్రభుత్వం పోయింది. శుక్లా పోయాడు. ప్రస్తుత సమాచార శాఖామంత్రి శ్రీ అద్వానీకి (జనతా) రాశారు తిరిగి పద్మాలయావారు తమ ప్రింటు బ్రతికేమిటని!


ఆయన మాత్రం వెంటనే ఏమి చెప్పగలడు! ఇలాటి కేసులెన్ని వుండవు గనుక ఆయనకు!! యంత్రాంగంలోని పెంట తుడుచుకుందుకు కనీసం మరో ఆర్నెల్లు పట్టవచ్చుగా ఆయనకు!!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street. C.I.T. Nagar. Madras-35

KAGADA 16 15-4-77 R. N. No. [illegible]/57 REGD. No. M. 7367. Rs. 1

కాగడా

ఆర్థికంగాఫిలింపరిశ్రమగగ్గోలు
విడుదలైనచిత్రాలు:ఘోరపరాజయాలు
పరకాయప్రవేశం:స్పెషల్‌న్యూస్
కొత్తచిత్రాలు:ఘాటైనసమీక్షలు



వెంకటేశ్వరస్వామిపట్లఇందిరఅపరాధం

పదవిపోయేంతవరకుస్వామిఉగ్రరూపం